ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం **
PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

విజయవాడ
గురువారం
10—1—1980
ANDHRAPATRIKA
Regd H/VJ No.49

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO
నెం: 66
సంచిక: 279
పేజీలు: 16
వెల: 30 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది.
తప్పక చదవండి!

321506

# ప్రభుత్వం నుండి నిష్క్రమణకు చరణ్ మంత్రివర్గం సమాయత్తం

## పునవిజయం సాధించిన శ్రీమతి గాంధికి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో ఘన విజయం సాధించినందుకు శ్రీమతి ఇందిరాగాంధికి ప్రధాన మంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు అభినందించారు. ఆమెకు తమతుభాకాంక్షలు అందజేశారు.

"లోక్‌సభ ఎన్నికలలో మీ పార్టీ ఘన విజయం సాధిస్తున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. దేశ భవిష్యాన్ని తీర్చిదిద్దడంలో మీకు శుభాకాంక్షలు అంద చేస్తున్నాను" అని శ్రీ చరణ్‌సింగ్ శ్రీమతిగాంధికి పంపిన సందేశంలో పేర్కొన్నారు

### అధికారంనుంచి తప్పుకునే నిర్ణయం

ఎన్నికల ఫలితాల దృష్ట్యా అధికారం నుంచి తప్పుకునేందుకు అనుమతించవలసిందని కోరుతూ మంత్రివర్గం ఆమోదించిన ఒక లేఖను అందజేయడానికి ప్రధాన మంత్రి శ్రీ చరణ్‌సింగ్ రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిని ఈ వేళ కలుసుకుంటారు.

శ్రీ చరణ్‌సింగ్ గత ఆగస్టు 20వ తేదీన తమ రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అధికారంలో కొనసాగవలసిందని రాష్ట్రపతి ఆయనను కోరారు.

ఈ ఉదయం సంక్షిప్తంగా జరిగిన మంత్రి వర్గ సమావేశానికి శ్రీ చరణ్‌సింగ్ అధ్యక్షత వహించారు.

ఆ తరువాత శ్రీ చరణ్‌సింగ్ సర్వోన్నతంలో మంత్రివర్గం శ్రీ చరణ్‌సింగ్ దేశానికి చేసిన సేవలను ప్రస్తుతించి, రికార్డులో చేర్చింది.

### కేంద్రమంత్రివర్గానికి సాగత్‌రాయ్ రాజీనామా

కలకత్తా, జనవరి 9 : కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయ మంత్రి శ్రీ సాగత్‌రాయ్ నేడు మంత్రి వర్గం నుండి రాజీనామా చేశారు.

లోక్‌సభ ఎన్నికలలో ఓడిపోయినందు వల్ల తాము మంత్రి మండలినుండి రాజీనామా చేస్తున్నట్లు శ్రీ రాయ్ ప్రధాని చరణ్‌సింగ్‌కు పంపిన టెలిగ్రాంలో పేర్కొన్నారు.

### పార్టీల బలాబలాలు

న్యూఢిల్లీ, జనవరి 9 : నేటి సాయంత్రం 5 గం లకి వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల వివరం.

| | |
|---|---|
| ప్రకటించిన స్థానాలు | 515 |
| కాంగ్రెసు [ఐ] | 348 |
| జనతా | 31 |
| జనతా [ఎస్] | 41 |
| కాంగ్రెసు [యు] | 13 |
| సి. పి. ఐ. | 10 |
| సి.పి.ఐ. [ఎం] | 33 |
| డి. ఎం. కె. | 16 |
| ఎ.డి.ఎం.కె. | 2 |
| అకాలీలు | 1 |
| ముస్లింలీగు | 3 |
| ఇతరులు | 17 |
| మొత్తం | 515 |

### మెక్కా మసీదుపై దాడి జరిపిన 63 మంది వధ

జెద్దా, సౌదీ అరేబియా, జనవరి 9 : మెక్కాలోని పెద్ద మసీదుపై నవంబర్‌లో దాడి జరిపిన 63 మందికి నేడు తలలు నరికి వేయడంద్వారా మరణ శిక్ష అమలు జరిపారు.

ఖాలిద్‌రాజ జారీ చేసిన డిక్రీని పురస్కరించుకొని ఎనిమిది నగరాలలో నేటి తెల్లవారు జామున ఈ శిక్షలు అమలు జరిగినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# ఇందిరాకాంగ్రెసుకు లోక్‌సభలో దాదాపు మూడింట రెండువంతుల మెజారిటీ

## ప్రతిపక్షం అంతా ఏ పార్టీకి రాని స్థితి

న్యూఢిల్లీ, జనవరి 9 : శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన వున్న కాంగ్రెస్ పార్టీకి సప్తమ లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ రావడానికి యింకా ఒక్క స్థానం మాత్రమే రావలసి ఉంది. ఇంకా వడవలసివుంది బీహార్‌లో రెండు నియోజక వర్గాలకు, అరుణాచల ప్రదేశ్‌లో రెండు నియోజక వర్గాలకు ఫలితాలు ఇంకారాలేదు. వీటిలో రెండుచోట్ల ఇందిరా కాంగ్రెస్ పోటీ చేసింది.

జనతా ఎస్. పార్టీ 41 స్థానాలను గెలుచుకొని రెండవ పెద్ద పార్టీగా వచ్చింది. కాంగ్రెస్—యు. 13 స్థానాలను,1977లో అధికారంలోకి వచ్చిన జనతా 32 స్థానాలను గెలుచుకొని తృతీయ, చతుర్థ స్థానాలను సంపాదించుకొన్నాయి. లోక్‌సభలో ప్రతిపక్షంగా గుర్తించబడడానికి అవసరమయిన బలం ఏ పార్టీకి రాలేదన్న సంగతి దీనితో స్పష్టమయింది.

సి. పి. ఎం. సంఘటన [సి. పి. ఎం, సి. పి. ఐ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, కేరళ కాంగ్రెస్ [మణి వర్గం] 53 స్థానాలను సంపాదించుకొన్నది. తర్వాత పోలింగ్ జరుగనున్న 16 స్థానాలలో ఈ సంఘటనకు రెండుస్థానాలు వచ్చినట్లయితే ప్రతిపక్షం హోదాను ఈ సంఘటన పొందవచ్చు.

ఇందిరా కాంగ్రెస్‌కు బ్రహ్మాండమయిన ప్రజామోదం లభించిన దరిమిలా ఇప్పుడు దృష్టి అంతా కొత్త ప్రభుత్వం నిర్మాణంపై కేంద్రీకరించబడింది.

మంత్రివర్గ నిర్మాణం గురించి ఇంకా గట్టిగా ఆలోచన ప్రారంభం కాలేదు. సీనియర్ నాయకులు ఇక్కడకు రావలసి ఉండడమే ఇందుకు కారణం.

అస్సాంలోని 12 నియోజక వర్గాలకు, మేఘాలయ, లడక్, [జమ్ము కాశ్మీర్] హిమాచల్ ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానానికీ తరువాత ఎన్నికలు జరుపబడతాయి.

ఒరిస్సాలోని ఒక నియోజక వర్గంలోనూ

(మిగతా 3 వ పేజీలో)

### మణిపూర్‌లో ఏ పార్టీకి మెజారిటీ రానిస్థితి

ఇంఫాల్, జనవరి 9 : మణిపూర్ శాసన సభ ఎన్నికలల్లో ఏ పార్టీకి మెజారిటీ వచ్చేటట్లు కనిపించటం లేదు.

శాసనసభలో మొత్తం 60 స్థానాలుండగా 42 స్థానాల ఫలితాలు తెలిశాయి. ఇందులో ఇండిపెండెంట్లు 15, కాంగ్రెసు [ఐ] 7, జనతా 7, కాంగ్రెసు [యు] 4, సి. పి. ఐ. 4, మణిపూర్ పీపుల్స్ పార్టీ 2, కుకి నేషనల్ అసెంబ్లీ 2, సి. పి. ఎం. 1 స్థానాలు గెలుచుకొన్నాయి.

మిగతా 14 స్థానాలలో వోట్ల లెక్కింపు సాగుతోంది. ఒక స్థానంలో ఎన్నిక రద్దు చేయబడింది.

### అరుణాచల్‌లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాని స్థితి

ఇటానగర్, జనవరి 9 : 30 మంది సభ్యులు గల అరుణాచల్ ప్రదేశ్ శాసనసభలో ఏ రాజకీయ పార్టీకి పూర్తి అధికృత వచ్చే అవకాశంలేదు.

అరుణాచల్ పీపుల్స్ పార్టీకి 13, కాంగ్రెసు[ఐ]కి 11, ఇండిపెండెంట్‌లకు 4 స్థానాలు వచ్చాయి. ఇంకా రెండు స్థానాల ఫలితాలు రావలసి ఉంది.

పీపుల్స్ పార్టీ అభ్యర్థి మాజీ ముఖ్య మంత్రి శ్రీ టోమోరిబా విజయం సాధించాడు.

# కొత్త మంత్రివర్గం శుక్రవారం ప్రమాణస్వీకారం చేసే సూచన

## నేడే కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 9 : ఇందిరా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ శుక్రవారానికి బదులుగా రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు పార్లమెంటు సెంట్రల్ హాలులో ఈ సమావేశం జరుగుతుంది.

శ్రీమతి ఇందిరాగాంధిని కాంగ్రెస్ [ఐ] పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా ఈ సమావేశం ఎన్నుకుంటుంది. మంత్రి మండలి శుక్రవారం నాడే పదవీస్వీకార ప్రమాణం చేయవచ్చు.

కాంగ్రెసు[ఐ]పార్లమెంటరీ బోర్డు రేపు ఉదయం 9—30 గంటలకు సమావేశం అవుతుంది. ఆ తరువాత కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

శ్రీమతిగాంధి మంత్రి వర్గంలో ఎవరు ఉండేది బోర్డు సమావేశంలో చర్చిస్తారని భావించబడుతుంది.

కాంగ్రెసు [ఐ]ని బ్రహ్మాండమైన మెజారిటీలో గెలిపించినందుకు వోటర్లకు కృతజ్ఞత తెల్పుతూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదిస్తుంది.

### శ్రీమతి గాంధికి ముఖ్యమంత్రి అభినందన

హైదరాబాదు, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో అఖండ విజయం సాధించినందుకు కాంగ్రెసు [ఐ] అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అభినందించారు.

శ్రీమతి గాంధికి పంపిన టెలిగ్రాంలో ఆయన ఇలా పేర్కొన్నారు.

'దేశమంతటా మన పార్టీ అఖండ విజయం సాధించినందుకు మిమ్మలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సుస్థిర ప్రభుత్వం కోసం మీకు, మీ నాయకత్వంలో ఆ కాంగ్రెసు పార్టీకి ప్రజలు విజయంచేకూర్చారు.

సమర్థవంతమూ, చైతన్యవంతమైన మీ నాయకత్వంలో దేశం యొక్క క్లిష్ట సమస్యలు పరిష్కరించబడతాయని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. మీ నాయకత్వంలో శాంతి సౌభాగ్యాలు, సుస్థిరత ప్రజలకు చేకూరుతాయనడంలో నాకు సందేహంలేదు.

మనమిప్పుడు సాధించిన విజయం 'ఇందిరా ప్రభంజనం' కాదని, నేను ఇటీవల అన్నట్లుగా 'ఇందిరా తుఫాన్'అని బుజువుచేసింది.

# బెంగాల్‌లో 41 స్థానాలలో మార్క్సిస్టు ఫ్రంట్ పునవిజయం: కాంగ్రెసు(ఐ) కి 4

## జనతా, అర్సు కాంగ్రెసుల ఘోర పరాజయం

కలకత్తా, జనవరి 9 : వచ్చిన బెంగాల్‌లో మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన గల వామపక్ష ఐక్య సంఘటనకు దాని మిత్ర పక్షమైన సి. పి. ఐ. కలసి రాష్ట్రంలో దాదాపుగా ఘనవిజయాన్ని సాధించే దశకు చేరినవని ఇంతవరకు ప్రకటించిన ఫలితాలను బట్టి తెల్కిస్తున్న నియోజక వర్గాలలో పోలింగ్ సరళిని బట్టి తెలుస్తోంది.

41 స్థానాల ఫలితాలు ప్రకటించబడినవి. వీటిలో మార్క్సిస్టుపార్టీకి —27, ఫార్వర్డ్ బ్లాక్‌కు—3,ఆర్. ఎస్. పి. 4, సి. పి. ఐ. 3, కాంగ్రెస్ [ఐ]—4 స్థానాలు లభించాయి.

మొత్తం 42 స్థానాలకు ఒక స్థానంలో లేబరువిర్టీ అభ్యర్థి హత్య ఫలితంగా పోలింగు రద్దు చేయబడింది. అంచనాల 41స్థానాలకు మాత్రమే ఫలితాలవస్తాయి

1977 మార్చినాటి ఎన్నికలలోసి. పి. ఐ. ఒక్క చోట కూడా గెలవలేదు. దాని సహకారి మార్క్సిస్టుపార్టీతో పాటు పొత్తుకుని దాని సహకారం పొందిన ఫలితంగా పోటీ చేసిన మొత్తం మూడు స్థానాలలోను రెండు చోట్ల గెలిచింది ఎమర్జెన్సీలో కూడా సి. పి. ఐ. దే పైచేయిగా ఉన్నది.

జనతా, అర్సు కాంగ్రెసులు రుదిచిపెట్టుకోవటమే గాక, ఈ పార్టీలకు చెందిన పెక్కుమంది అభ్యర్థులు ధరావతులు కూడా కోల్పోయారు

దక్షిణ కలకత్తా నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ సత్యసాధన్ చక్రవర్తి ఎన్నికైనారు. ఈ స్థానంలో రద్దయిన లోక్‌సభ సభ్యుడయిన జనతా అభ్యర్థి దిలీప్ చక్రవర్తి, అర్సు కాంగ్రెసు నాయకుడు ప్రియరంజన్‌దాస్‌మున్షీలు డిపాజిట్లు కోల్పోయారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ భోలానాథ్‌సేన్ ప్రధాన ప్రత్యర్థిగా వోడిపోవడం జరిగింది.

అలాగే కలకత్తా ఈశాన్య నియోజక వర్గంలో కూడా మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ సుశీల్‌మైత్రా గెలిచారు. ఇక్కడ కాంగ్రెస్ [ఐ] రెండవ స్థానంలో ఉన్నది జనతాపార్టీ తరుపున పోటీ చేసిన రద్దయిన లోక్‌సభ సభ్యుడు డాక్టర్ ఏ. సి. చందర్ [మాజీ కేంద్ర మంత్రి], రాష్ట్ర అర్సు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుదీప్‌బందోపాధ్యాయ డిపాజిట్లు కోల్పోయారు.

హౌరా నియోజకవర్గంలో ఎనర్జీపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎస్. నూర్ వోడిపోయారు. ఆయన తమ రాజకీయ జీవితంలో ఎన్నికలలో వోడిపోవడం ఇదే ప్రథమం.

ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి బీహారులోని తరబారా నియోజకవర్గం ఎదిలి ఈ నియోజక వర్గానికి రావడంవల్ల రెండవ స్థానంలోకి వచ్చారు. ఇక్కడ కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ అశోక్‌సేన్ గెలిచారు.

హుగ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసు [ఐ] రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎ. బి. గనిఖాన్‌చౌధురి ఎన్నికైనారు. ఇక్కడ మార్క్సిస్టు అభ్యర్థి రెండవ స్థానంలో ఉన్నారు ఖాన్‌చౌధురి లక్షకు పైగా మెజారిటి వోట్లు, 13 వేలు.

రోయ్‌గంజ్ స్థానంలో అఖిల భారత కాంగ్రెసు [ఐ] పరిశీలకుడు శ్రీ ప్రణబ్ ముఖర్జీ మార్క్సిస్టు అభ్యర్థి చేతిలో వోడిపోయారు.

సుమారు నిముగురు మార్క్సిస్టు ఫ్రంట్ అభ్యర్థులు లక్షకు పైగా వోట్ల మెజారిటితో గెలిచారు. మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిర్మయిబోసు లక్షన్నర పైగా ఓట్లతో ఎన్నికయ్యారు.

### ఓడిపోయిన ప్రముఖులు

మాజీ ముఖ్యమంత్రి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ సిద్ధార్థశంకర్ రాయ్ సౌత్ కలకత్తా నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ సుభాష్ చక్రవర్తి చేతిలో వోడిపోయారు.

కాంగ్రెస్ నాయకుడు శ్రీ ప్రఫుల్లచంద్రసేన్, అర్సు కాంగ్రెసు నాయకుడు శ్రీ సుగతాలాయ్, మాజీ కేంద్ర మంత్రి మిస్ లభామైతి [జనతా], శ్రీ సమర్‌గుహ [జనతా], సి. పి. ఐ మాజీ అధ్యక్షుడు శ్రీ అరుణ్‌మైత్రా, అర్సు కాంగ్రెసు నాయకుడు శ్రీ ప్రియరంజన్‌దాసుమున్షీ.

శ్రీ మున్షీ దక్షిణ కలకత్తాలోను, పురులియాలోను కూడా పోటీ చేసి రెండు చోట్ల ధరావతులు కోల్పోయారు.

మార్క్సిస్టు ఫ్రంట్‌లో విజయం సాధించిన ప్రముఖులలో శ్రీ జ్యోతిర్మయిబోసు, సమర్‌ముఖర్జీ, బ్రిదిప్‌చౌధురి [ఆర్. ఎస్. పి.] లు ఉన్నారు. బ్రిదిప్‌చౌధురికి ఇంతవరకు వోటులు అనేది తెలియదు.

మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిర్మయిబోసు నిన్న కలకత్తాలో ఒక ప్రకటన చేస్తూ మార్క్సిస్టు ఫ్రంట్‌కు ఘన విజయం చేకూర్చినందుకు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒక విదేశం ఈ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి దీర్ఘకాలం ప్రయత్నించినదని, ఒక మతవాద మత పార్టీని ఇందుకు సనిముట్టుగా దుపయోగించుకున్నదని, అయినప్పటికీ బెంగాలు ప్రజలు నిజమైన లౌకికవాదులమని ఎన్నికలలో రుజువు చేశారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

### కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

# జనతా పార్టీ పాలనలోని రాష్ట్ర ప్రభుత్వాలు రాజీనామా చేయవు

న్యూఢిల్లీ, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు[ఐ] దిగ్విజయం సాధించిన దరిమిలా హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్,మధ్య ప్రదేశ్. హర్యానా, బీహార్ రాష్ట్రాలలోని జనతా పార్టీ ప్రభుత్వాలు రాజీనామా చేయడంలేదు.

జనతాపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయానికి వచ్చింది.

సమావేశానికి జనతాపాలనలోని రాష్ట్రం ముఖ్యమంత్రులు హాజరయ్యారు. కేంద్రంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 1977 జూన్ నెలకొని ఉన్న పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి పోలిక లేదని సమావేశం అభిప్రాయపడినట్లు తెలిసింది.

పార్లమెంటరీ బోర్డు లోక్‌సభ ఎన్నికల ఫలితాలను సమీక్షించింది. అంతః కలహాల వల్లను, లోక్‌దళ్ అధ్వర్యం వహించిన ఆపద్ధర్మ ప్రభుత్వానికి, అంతకు మునుపు పని చేసిన జనతా ప్రభుత్వానికి మధ్య గల తేడాను ప్రజలు గుర్తించ లేక పోవడంవల్లను జనతా పార్టీ వోడిపోయిందని పార్లమెంటరీ బోర్డు అభిప్రాయపడింది.

ఆపద్ధర్మ ప్రభుత్వం చేసిన పొరపాట్లు జనతాపార్టిని దెబ్బతీశాయని బోర్డు సభ్యులు ఒకరు అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి శ్రీ దేవరస్‌సింగ్ షెఖావత్, శ్రీ వీరేంద్రకుమార్ పట్టేరియా, శ్రీ భజన్‌లాల్, శ్రీ రాంసుందర్‌దాస్ కూడా హాజరయ్యారు.

### జనవరి 23న యు. పి. శాసనసభ సమావేశం

లక్నో, జనవరి 9 : ఉత్తరప్రదేశ్ ఉభయ శాసనసభలను జనవరి 23ననమావేశపరచనున్నారు. రాష్ట్రగవర్నర్ శ్రీ జి. డి. తపసే నేడు ఉత్తర్వు చేశారు.

ఈ సమావేశంలో తన బలాన్ని నిరూపించుకోగలనని ముఖ్యమంత్రి శ్రీ బనారసీదాస్ విలేకరులకు తెలియజేశారు.

—o:o—

### రాజమండ్రిలో హత్య

రాజమండ్రి, జనవరి 9 : ఎ. పి కాగితం మిల్లు గేటువద్ద నిర్భాగ్యరాలి చంద్రారావు ఆదివారం ఏ పిడిచి చంపారు. వారి లైమ్యాసపై లాగా [illegible] హత్యకు కారణమయినట్లు తెలుస్తోంది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.[స్వ. ప్ర]

### తాజా వార్త

న్యూఢిల్లీ, జనవరి 9 : ఏడవ లోక్‌సభలో ఇందిరా కాంగ్రెసు 350 స్థానాలు సంపాదించుకొని పోలింగ్ జరిగిన 525 స్థానాలలో మూడింట రెండు వంతుల స్థానాలు స్వాధీనం చేసుకో గలిగింది.

# కర్ణాటకలో కాంగ్రెసు (ఐ) ప్రభుత్వానికి 70 మంది కాంగ్రెసు (యు) లెజిస్లేటరుల మద్దతు

బెంగుళూరు, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెసు [యు] ఘోరపరాజయం చెందిన దృష్ట్యా ఈపార్టీకి చెందిన 70 మంది లెజిస్లేటరులు రాష్ట్రంలో కాంగ్రెసు[ఐ] మంత్రివర్గంకు మద్దతు యివ్వనిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

అలాంటి ప్రభుత్వానికి బేషరతుగా మద్దతునం ప్రకటిస్తూ లెజిస్లేటరులు సంతకాలు చేసిన లేఖను కాంగ్రెసు [ఐ] పార్లమెంటరీ బోర్డుకు ఇటీవల కాంగ్రెసును విడనాడిన రాష్ట్రమంత్రి గ్వారా అందజేశారు.

రాష్ట్రానికి [illegible] కాంగ్రెసు [ఐ] [illegible] నాయకుడు [illegible] గుండూరావు పార్టి

(మిగతా 3 వ పేజీలో)

### 17న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జనవరి 9 . ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి జనవరి 17న సమావేశం అవుతుంది.

### యు. పి. లో కాంగ్రెస్ (ఐ) కి 51 స్థానాలు

# బలియా నుండి జనతా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఎన్నిక



లక్నో, జనవరి 9 : ఉత్తరప్రదేశ్‌లోని బలియా నియోజక వర్గం నుండి జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన సమీప కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ జగన్నాథ్‌చౌదరిపై 23,588 వోట్ల మెజారిటీలో విజయం సాధించారు.

రాష్ట్రంలని మొత్తం 85 స్థానాల ఫలితాలు ప్రకటించబడ్డాయి. వీటిలో కాంగ్రెస్ [ఐ]కి 51స్థానాలు, జనతా [ఎస్]కు29, జనతాపార్టీకి 3, సి.పి. ఐ. కి. ఒకటి,ఇండిపెండెంట్లకు ఒకటి స్థానాలు లభించాయి.

లఖ్మోహా నియోజక వర్గంనుండి జనతా [ఎస్] అభ్యర్థి శ్రీ చంద్రపాల్ ఎన్నికయ్యారు.

ఏలోజాబాదు నియోజక వర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ఎన్నికయ్యారు.

### దక్షిణాది రాష్ట్రాలలో

# 1977 నాటికంటె ఇందిరా కాంగ్రెసుకు అధికంగా ఓట్లు

న్యూఢిల్లీ, జనవరి9 : తమిళనాడు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక—కేరళ రాష్ట్రాలలో ఇందిరా కాంగ్రెసు బాగా నిలదొక్కుకుంది.

1977 నాటికంటె ఈ పర్యాయం ఆ పార్టికి మూడుశాతం వోట్లు ఈనాలుగు దక్షిణాది రాష్ట్రాలలో అధికంగా వచ్చాయి.

తమిళనాడులో దశాబ్దంగా ప్రాంతీయ పార్టీలు ఆదిపత్యం నహిస్తున్నాయి. ఈ పర్యాయం ఎన్నికలలో శ్రీమతి గాంధి ఆ రాష్ట్రంలో జాతీయ పార్టికి స్థానం కల్పించారు. 31.64 శాతం వోట్లు పంచుకున్నారు.

కర్ణాటకలో మరొక పర్యాయం ఇందిరా కాంగ్రెసు తన ఎంపికనాన్ని నిరూపించింది. కాంగ్రెసు [యు] ను మూడవ స్థానానికి నెట్టివేసింది.

కాంగ్రెసు [యు] 28 స్థానాలకు పోటీ చేసి ఒక్క స్థానం కూడా సంపాదించుకో లేకపోయింది. 15 శాతం వోట్లు మాత్రం వచ్చాయి. కాంగ్రెసు [ఐ] కి 54 శాతం వోట్లు లభించగా 27 స్థానాలు దక్కాయి.

అన్నా డి. ఎం. కె. కు రెండు స్థానాలు మాత్రమే లభించాయి. 25 శాతం వోట్లు వచ్చాయి.

మరొక చిత్రం డి. ఎం. కె. కు 21 శాతం వోట్లు రాగా 15 స్థానాలు గెలుచుకుంది. అది పోటీ చేసింది 15 స్థానాలకు మాత్రమే.

అన్నా డి. ఎం. కె. 24 స్థానాలకు పోటీ చేసి రెండు స్థానాలు మాత్రమే గెలుచుకుంది

ఈ పర్యాయం ఎన్నికలలో కేరళ

(మిగతా 3 వ పేజీలో)

### కార్టూన్ షో

'ఓటర్ల మీద అలిగి అన్నం మానేస్తే ఏం లాభం . వూళ్లోనే వుండి ప్రజాసేవ చేసే అవకాశం వచ్చిందని సంతోషంతో చెప్పండి !'

ప్రజల విజ్ఞతకు
నిదర్శనం : పి.వి.

హైదరాబాద్, జనవరి 9 : ప్రజలు ఈ ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధిని,

(మిగతా 8 వ కాలంలో)

జ్యోతిబాసు వ్యాఖ్య

# శ్రీమతి గాంధీ గెలుపు ప్రజాస్వామ్యానికి ముప్పు

కలకత్తా, జనవరి 9 : శ్రీమతి ఇందిరా గాంధి సాధించిన ఘన విజయం వల్ల దేశంలో ప్రజాస్వామ్యం మర్మోన్నతి అవ్వడమే, చిక్కుకొన్నదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు వ్యాఖ్యానించారు.

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు [ఐ] విజయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ బాసు పశ్చిమ బెంగాలు ప్రజలు నిరంకుశ శక్తుల ప్రచారాలను లెక్క చెయ్యకుండా వామపక్ష ప్రజాస్వామ్యం శక్తులకు వోటు చేసారని అన్నారు.

ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులకు ఇపుడు తమకుతాము పునర్వ్యవస్థీకరించుకుని, పట్టణాలలోనూ, గ్రామాలలోనూ ఉన్న కార్మిక వర్గాలను ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే ఉద్యమంలోఉత్సాహంగా భాగం పంచుకొనే విధంగా ఒక పటిష్టమైన వ్యవస్థగా రూపొందించాల్సిన మహత్తరమైన బాధ్యత ఏర్పడిందని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

## శ్రీమతి శకుంతలాదేవి లెక్కల తారుమారు

న్యూఢిల్లీ, జనవరి 9 : ప్రముఖ గణిత శాస్త్రజ్ఞురాలు శ్రీమతి శకుంతలాదేవి మొదటి సారిగా ఆంధ్రలో దారితప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ [ఐ] అభ్యర్థురాలు శ్రీమతి ఇందిరా గాంధిపై పోటీ చేసి గెలుపొందడానికి ఆమె వేసిన లెక్కలు తప్పుగా రుజువయ్యాయి.

మానవ కంప్యూటరుగా పేరుగాంచిన శ్రీమతి శకుంతలాదేవి మెదక్ నియోజక వర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేసి 6,514 వోట్లతో 5వ స్థానాన్ని సంపాదించి, డిపాజిట్టు కూడా కోల్పోయారు.

## అమ్మకము

డిశంబరు ఆఖరు కాబట్టి బాంబేలో కొన్ని కంపెనీలో 'బి'క్లాస్, 'సి' క్లాస్ సప్లై కా 2లారీలు కొనిఉన్నాము. 8' × 4' పై జరు.30 నుంచి రు. 150 వరకు ఎన్ని వేల షీట్లు కావాలన్న ఇవ్వగలవారము. ఎక్కువగా కావలసిన వారు తమ అడ్రసు తెలుప ప్రార్థన. నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్‌టాకీస్ వద్ద, విజయవాడ—2, ఫోన్ : 74919.

## వేలం ప్రకటన

దక్షిణ రైల్వే — వేలం అమ్మకములు

పనికిరాని స్టీల్ స్క్రాప్, రెయిల్సు, నాన్ ఫెర్రస్ స్క్రాప్స్, లోతైన స్టాకు, బారెల్సు, వేస్టు పేపరుమొదలైనవానిని ESD,GSD MSD గోల్డింగ్‌రాక్, తిరుచ్చిరాప్ 17-1-80 నూ, GSD పెరంబూరు వద్ద 23-1-80 నూ, COS office ఆయనావరం, మదరాసువద్ద 24.1.80 నూ MGSD అశోక పురం, మైసూరు సైట్‌వద్ద 30-1-80 నూ ఉ 9 గంటలకు వేలం చేయబడును

Galley & Co., Madras.600002.

## భారత ప్రభుత్వం
## మిలిటరి ఇంజినీర్ సర్వీసెస్

ఈ క్రింది పనులు చేయుటకు టెండర్లు జారీచేయుటకు తగిన తరగతికి చెందిన కాంట్రాక్టరుల నుండి దరఖాస్తులు గారిసన్ ఇంజినీర్ [పి] విశాఖపట్నం—5 కు 18—1—80 తేది వరకు కోరబడుచున్నవి. [1] విశాఖపట్నంలోని ఎం ఇ ఎస్ ముఖ్యమైన వ్యక్తుల కొరకు వివాహితుల నివాస వసతికి వేలు పలపై పు సర్వీసులు కల్పించుట [అన.బంధ పని] అంచనా విలువ: రూ. 1.25 లక్షలు. ధరావతు సొమ్ము రూ. 4,000 [2] విశాఖపట్నంవద్ద ఎస్ ఎస్ టి ఎల్ వద్ద కొన్ని క్వార్టర్లకు వెలుపలి సర్వీసులు అనగా రోడ్డు, నీటినళ్లు, మురుగునీటి పారుదల ఏర్పాటు మరియు డ్రెయినేజి సౌకర్యములు కల్పించుట. అంచనా విలువ రూ 1.20 లక్షలు. ధరావతుసొమ్ము రూ. 3750. ఇతర వివరాలకు 9—1—80 తేదీ ఇండియన్ రేడ్ జర్నల్ చూడండి.

DAVP 683 (1546) 79

## నోటీసు

అడిషనల్ చీఫ్ జడ్జి కమ్ II అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి వారి కోర్టులో సిటి సివిల్ కోర్టు, హైదరాబాద్

C M A. No 5[illegible] of 1979.

మెసర్స్ కాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్. వాది మరియు

శ్రీ సింహాద్రి వెంకట్రావు, ప్రొపయిటర్, నెం. రాడ్ ఏజన్సీస్,

కాన్వెంట్‌వీధి, విజయవాడ—1 ప్రతివాదులు

ఎ ఎస్. నెం. 1300 of 1975లో, 10వ అసిస్టెంట్ జడ్జి సిటి సివిల్ కోర్టు, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు, సివిల్ మిసలేనియస్ అప్లీల్ నెం. 59 అఫ్ 1979ను విచారణకోసం 25.1.1980 తేదికి వాయిదా వేసినట్లు ప్రతివాదికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడుచున్నది సదరు ప్రతివాది పై విచారణ తేదీన ఉ 11 గంటలకు స్వయంగాగాని లేదా అధికారపూర్వకమైన ఏజెంటు ద్వారా లేక అడ్వొకేటు ద్వారా హాజరై తన వాదనను విన్నవించుకొనవలెను లేనిచో అప్లీలు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

(సం ద్వారకనాథ్,
తేది 5.1.1980 అప్లీలుదారుని అడ్వొకేట్

## గాంధీ ప్రకాశం నగర్ గ్రామ పంచాయతీ
## టెండరు ప్రకటన

గాంధి ప్రకాశంనగర్ గ్రామ పంచాయితీలో చేయబడు యీ క్రిందినుదహరించిన పనులు చేయుటకుగాను సీలుచేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచేగాని వారి అధికారము పొందినవారిచేగాని పంచాయితీ ఆఫీసువద్ద తి. 11—1—1980 నం. రం. తేదీ శుక్రవారం ఉదయం 11 00 గం ం వరకు తీసుకొనబడును. అదేరోజు 11.30 గం. లకు తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పనివేళల నేరందు తెలుసుకొనవచ్చును

షెడ్యూలు

| వరుస నెం. | పని వివరము | ఎస్టిమేటు మొత్తం | కట్టవలసిన డిపాజిట్టు |
|---|---|---|---|
| | | రు. | రు. |
| 1. | ప్రకాశంనగర్‌లో శ్రీమతి డి. సూర్యకాంతం ఇంటినుండి శ్రీ ఎస్. శేషగిరిరావు ఇంటివరకు తారురోడు చేయుట | 10,000 | 500 |
| 2. | ప్రకాశంనగర్‌లో లేడీస్‌క్లబ్‌నుండి శ్రీమతి ఎస్. సత్యవతి ఇంటివరకు తారుంకిడ్డు చేయుట. | 10,000 | 500 |
| 3. | ప్రకాశంనగర్‌లో శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి ఇంటినుండి అర్థాబ్యాంకువరకు తారురోడ్డుచేయుట. | 10,000 | 500 |
| 4. | ప్రకాశంనగర్‌లో శ్రీమతి వి. మంగాయమ్మ ఇంటి నుండి శ్రీమతి ఎస్. ఆర్. కె. శారదాదేవి ఇంటివరకు తారురోడ్డుచేయుట. | 10,000 | 500 |
| 5. | ప్రకాశంనగర్‌లో శ్రీ ఎమ్ అన్నారెడ్డి ఇంటి నుండి శ్రీమతి ఆర్. కృష్ణవేణి ఇంటి వరకు తారురోడ్డు చేయుట. | 10,000 | 500 |
| 6. | ప్రకాశంనగర్‌లో శ్రీ కుంచే జగదీశ్వరరావు ఇంటి నుండి శ్రీ కె. విజయరత్నం ఇంటివరకు తారురోడు చేయుట. | 10,000 | 500 |
| 7. | గాంధిపురం వెం. 2 లో శ్రీమతి చలంకూరి లక్ష్మి నర్సమ్మ ఇంటినుండి శ్రీమతి వడాల కమలమ్మ ఇంటి వరకు తారురోడ్డుచేయుట. | 10,000 | 500 |
| 8. | గాంధిపురం వెం. 2 లో శ్రీ అంగర వెంకటరమణారావు ఇంటినుండి శ్రీమతి చెంకూరి లక్ష్మి నర్సమ్మ ఇంటి వరకు సిమ్మెంటు డ్రైను నిర్మాణం. | 10,000 | 500 |

(సం) పి. రామకృష్ణారెడ్డి, ఎం. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గాంధి ప్రకాశంనగర్ గ్రామ పంచాయితీ.

DIP.No.87/G2/Advt/80

## స్టీల్ అథారిటి ఆఫ్ ఇండియా లిమిటెడ్
### విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు

9-15-6 సి.బి.ఎమ్.కాంపౌండ్, విశాఖపట్నం-530 003.

Telephone No. 2261 (3 lines) Telegram : VISTEELINDA, Telex No. 0495 - 284.

### టెండరు నోటీసు No. VSP - 6 of 1979 - 80

ఈ దిగువ పేర్కొన్న పనులకు సి. పి. డబ్ల్యు. డి., రాష్ట్ర పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్., రైల్వేస్ కేంద్రప్రభుత్వ రంగంలోని సంస్థలలో గుర్తింపు పొందిన, తగిన అనుభవం గలిగిన ప్రసిద్ధ సంస్థలనుంచిన్నీ ఐటం రేటు టెండర్లను సీలువేసిన కవర్లలో ఈ దిగువనియబడిన తేదీలలో సా. 3—00 గంటల వరకు స్వీకరించబడును ఆలస్యంగా అందిన టెండర్లు నిరాకరించబడును. వానిని పరిశీలించరు. టెండర్లు ఈ క్రింది సంతకపు దారువిధే గాని లేదా వారి అనుమతి పొందిన వారి ప్రతినిధిచే గాని వారి ఆఫీసులో ఈ దిగువ పేర్కొనబడిన తేదీలలో సా. 3—30 గంటలకు తెరువబడును.

| స్పెసిఫికేషన్ నెం. | పని పేరు | ధరావతు | టెండరు డాకుమెంట్ వెల | కాల పరిమితి | టెండర్లు తెరచుతేది |
|---|---|---|---|---|---|
| 1. VSP/C.11 | స్టీల్ ప్లేజ్ తయారీకి సిద్ధంగా నిర్మించుట. | టెండరు విలువలో 1 [ఒక] శాతం. | రు.51 [యాభై ఒక్కరూపాయలుమాత్రం] | 5 నుండి 8 [5 నుండి 8 నెలలు దశలు వారీగా] | 28-1-1980 |
| 2. VSP/C. 9 | బేరింగులు సిద్ధం | టెండరు విలువలో 1 [ఒక] శాతం | రు. 25 [ఇరవైఐదు రూపాయలు మాత్రం] | 6 [ఆరు నెలలు] | 29-1-1980 |

టెండరు డాకుమెంట్లు [ఇతరులకు మార్చుకొనరాదు]ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, విశాఖపట్నం, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు పేర్న విశాఖపట్నంలోని ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టు ద్వారా టెండరు పారమువ కిరీదును చెల్లించి పొందవచ్చును. టెండరు డాకుమెంట్లను సీనియర్ మేనేజర్ [కన్‌స్ట్రక్షన్] వారి ఆఫీసు నుంచి 5—1—1980 నుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. టెండరు డాకుమెంట్ల అమ్మకము 25—1—1980 తేది సా.3—00 గంటలకు నిలిపివేయబడును పోస్టు ద్వారా టెండరు డాకుమెంట్లు పంపబడవు

టెండరర్లు ధరావతును [టెండరు మొత్తములో 1 శాతంకు సమానమయిన మొత్తం] 'స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు' పేర్న విశాఖపట్నంలోని ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. ధరావతు జతపరచని టెండరులు నిరాకరించబడును.

టెండర్లతోబాటు ఈ క్రింది వానిని కూడా టెండర్లు దాఖలు చేయవలెను.

1. కేంద్ర లేదా రాష్ట్రప్రభుత్వములు, పి డబ్ల్యు.డి, ఎం ఇ ఎస్. రైల్వేస్‌కు లేదా ఏదయినా పబ్లిక్‌రంగంకు చెందిన సంస్థలలో తిజి స్పేషను సర్టిఫికేటుకు సంబంధించిన అథెంటిక్ కాపీ

2. పై పనిని నిర్వహించగలిగిన స్థోమతును సూచిస్తూ ఒక షెడ్యూలు బ్యాంకునుండి టెండర్ల ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తూ యిచ్చిన సర్టిఫికేట్

3. పని నిర్వహణకు అవసరమయిన సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాన్ని బుజువు చేసే అంశములు

4 ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్.

5 తమ /తన వద్ద పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి పి ఎఫ్ చట్టం క్రింద స్టేషన్ సర్టిఫికేట్ వివరాలు.

6. గడచిన 5 ఏండ్లలో నిర్వహించిన పనుల వివరము, తగు నిదర్శనములతో.

టెండర్లు స్వీకరించే రోజున అనివార్యమైన పెట్టు రోజుగా ప్రకటించినచో టెండర్లు ఆ పరుసటి రోజున సా 3—00 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా 3—30 గంటలకు తెరువబడును.

టెండర్లను వేర్వేరుగా సీలువేసిన కవర్లలో పంపవలెను. కవరుపైన పని పేరు స్పష్టంగా వ్రాయవలెను. టెండర్లను ఇందుకై ఏర్పరచిన పెట్టెలో వేయగనను పోస్టు ద్వారా పంపిన టెండరులు అంగీకరించబడవు.

టెండర్లు తెరువబడు తేది నుండి [మూడు] 3 నెలల వరకు వానిని అంగీకరించుటకు చెల్లుబడి కాగలవు.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా టెండర్లు స్వీకరించే ప్రతిపాదనను వాయిదా వేయడమించుటకును, టెండరు డాకుమెంట్ల విలువను 9. చెల్లించకుండుటకు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు హక్కును కలిగి ఉంటుంది.

సీనియర్ మేనేజర్ (కన్‌స్ట్రక్షన్)

# జనతా, లోక్‌దళ్‌ల ఐక్యతకై నాయకులకు కామత్ విజ్ఞప్తి

నాగపూర్, జనవరి 9 . దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అసమర్థనంతంగా పని చేసేందుకు లోక్‌సభలో పటిష్టమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా జనతా, లోక్‌దళ్ పార్టీలు ఏకం కావాలని ప్రముఖ పార్లమెంటేరియన్, జనతా పార్టీ నాయకుడు అయిన శ్రీ హెచ్. వి. కామత్ ఆ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశారు

నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ కామత్ అంతరంగిక కలహాలవల్ల, అంతిమ సమయంలో ఒక వర్గం పార్టీ నుండి విడిపోవడంవల్ల జనతాపార్టీ ఎన్నికలలో ఘోర పరాజయాన్ని పొందిందని అన్నారు.

శ్రీమతిగాంధి సాధించిన అఖండ విజయానికి ఆమెను అభినందిస్తూ శ్రీ కామత్ శ్రీమతిగాంధికి, ఆమె పార్టీకి లభించిన ఇంత పెద్ద మెజారిటీ ప్రజాస్వామ్యానికి హాని కలిగించక పోయినప్పటికీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి మాత్రం తోడ్పడదని అన్నారు.

శ్రీమతిగాంధి పత్రికా స్వేచ్ఛను మళ్లీ అణచివేయవచ్చునని, వార్తా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించవచ్చునని శ్రీ కామత్ తమ భయాన్ని వ్యక్తపరచారు

శ్రీ దేవరాజఅర్స్ తొందరపడి రాజీనామా చేయకుండా విశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొని వుండవలసిందని శ్రీ కామత్ తమ అభిప్రాయం వ్యక్త పరచారు.

—:o:—

## శ్రీమతి గాంధికి బంగ్లాదేశ్ అధ్యక్షుని అభినందనలు

ఢాకా, జనవరి 9 : లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించిన శ్రీమతి ఇందిరాగాంధిని బంగ్లాదేశ్ అధ్యక్షులు శ్రీ జియావుర్ రహ్మాన్ విన్న అభినందించారు.

శ్రీమతి గాంధికి హార్దికాభినందనలు తెలుపుతూ పంపిన సందేశంలో శ్రీ జియా దేశాన్ని సుస్థిర పురోగమన మార్గంలో నడిపించగల ఆమె నాయకత్వం వల్ల ప్రజలకు గల విశ్వాసానికి ఎన్నికలలో ఆమె సాధించిన విజయం తార్కాణమని పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి భవిష్యత్తులో అన్ని రంగాలలోనూ విజయం సాధించాలని తాము, తమ దేశ ప్రజలు కోరుకుంటున్నామని శ్రీ జియా తమ సందేశంలో పేర్కొన్నారు.

## శ్రీమతి గాంధీకి - వి. వి. గిరి అభినందన

మద్రాసు, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో ఘనవిజయాన్ని సాధించినందుకు కాంగ్రెస్ [ఐ] అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధిని మాజీరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అభినందించారు

రాజ్యాంగంలోని ప్రజాస్వామిక సిద్ధాంతాలకు రక్షణ కల్పించబడుతుందని, సామాన్య ప్రజల ఆర్థికాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమివ్వబడుతుందన్న తమ ఆశాభావాన్ని శ్రీ గిరి శ్రీమతి గాంధికి పంపిన టెలిగ్రాంలో వ్యక్త పరిచారు.

—:o:—

## జనవరి 10న కాంగ్రెసు కార్యవర్గం సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 9 : కాంగ్రెసు కార్యవర్గం సమావేశం జనవరి పదవతేదీన యిక్కడ జరుగుతుంది.

లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో తమపార్టీ అఖండవిజయాన్ని సమకూర్చినందుకు ప్రజలను అభినందిస్తూ తీర్మానం చేశారు.

## ఫెర్నాండెజ్ ఎన్నిక

పాట్నా, జనవరి 9 . బీహారులోని ముజఫర్‌పూర్ నియోజకవర్గం నుండి కేంద్ర మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ [లోక్‌దళ్] తమ సమీప జనతా ప్రత్యర్థి శ్రీ దిగ్విజయ నారాయణ్‌సింగ్‌పై 23,109 వోట్ల అధిక్యతతో విజయం సాధించి లోక్‌సభకు తిరిగి ఎన్నికయ్యారు.

# పాట్నాలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

పాట్నా, జనవరి 9-పాట్నా లోక్‌సభ నియోజక వర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామావతార్ శాస్త్రి గెలుపొందారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి రద్దు అయిన లోక్‌సభ సభ్యుడు శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హాను శ్రీ శాస్త్రి 20 వేల వోట్ల తేడాతో వోడించారు. శ్రీ శాస్త్రికి 1,67,290 వోట్లు రాగా శ్రీ సిన్హాకు 1,46,877 వోట్లు వచ్చాయి.

## త్రిపుర వెస్టులో మార్క్సిస్టు

త్రిపుర వెస్టు లోక్‌సభ నియోజక వర్గం నుండి మార్క్సిస్టు అభ్యర్థి తన సమీప కాంగ్రెసు [ఐ] ప్రత్యర్థి శ్రీ అశోక్‌భట్టాచార్జీపై 55,345 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## కేదార్ పాండే విజయం

బెట్టయ్ నియోజకవర్గంలో బీహార్ కాంగ్రెసు [ఐ] అధ్యక్షుడు శ్రీ కేదార్ పాండేకేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఫఖీరుద్దీన్ అలీ అహ్మద్‌పై లక్ష వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## జెహనాబాద్‌లో కాంగ్రెసు (ఐ)

జెహనాబాద్‌లో కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ మహేంద్ర ప్రసాద్ తన సమీప కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చంద్రశేఖర్‌సింగ్‌ను 28 వేల వోట్ల మెజారిటీతో వోడించారు.

## కృష్ణగంజ్‌లో కాంగ్రెసు (ఐ)

కృష్ణగంజ్ నియోజక వర్గంలో కాంగ్రెసు [ఐ] అభ్యర్థి తన సమీప జనతా ప్రత్యర్థి హబీబుద్దీన్ అహ్మద్‌పై 99 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## హాజీపూర్‌లో లోక్‌దళ్

హాజీపూర్ నియోజక వర్గంలో లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ రామ్ బలాస్ పాస్వాన్ తన సమీప జనతా ప్రత్యర్థి శ్రీ మేదినీ పాస్వాన్‌పై 1,45,849 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## బాలియాలో కమ్యూనిస్టు

బాల్లియా నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సూర్యనారాయణసింగ్ తన సమీప కాంగ్రెసు [ఐ] ప్రత్యర్థి శ్రీమతి చంద్రభానుదేవిపై 1900 వోట్ల మెజారిటీతో గెలుపొందారు

## రాజ్ మోహన్‌గాంధీ ఓటమి

భోపాల్, జనవరి 9 : మధ్యప్రదేశ్‌లోని బస్తర్ నియోజకవర్గంలో ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కర్మ జనతా అభ్యర్థిపై 15050 వోట్ల మెజారిటీతో గెలుపొందారు

## షడోల్‌లో కాంగ్రెస్ (ఐ)

మధ్యప్రదేశ్‌లోని షడోల్ నియోజకవర్గం నుండి కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ దిలీప్‌సింగ్ 56,127 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

మధురాపూర్ నియోజకవర్గం నుండి మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ ముకుందరావ్ మండల్ 77842 వోట్ల మెజారిటీతో ఎన్నికయారు.

జల్పాయిగురి నియోజకవర్గం నుండి మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ సుబోధ్ సేన్ 90,396 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## సేలంలో డి.ఎం.కె. అభ్యర్థి విజయం

మద్రాసు, జనవరి 9· సేలం లోక్‌సభా నియోజకవర్గం నుండి డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ సి. వళనిచ్చన్ తన సమీప ఎ ఐ. ఎ.డి.ఎం.కె. అభ్యర్థి శ్రీ పి. కణ్ణన్‌పై 26258 వోట్ల అధిక్యతతో గెలుపొందారు.

## శివకాశిలో ఎ.డి.ఎం.కె. అభ్యర్థి విజయం

మద్రాసు, జనవరి 9 : శివకాశి నియోజకవర్గంలో ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ ఎస్ సౌందరరాజన్ తన సమీప ప్రత్యర్థి శ్రీమతి జయలక్ష్మి పై వోడించారు.

# గుజరాత్-తమిళనాడు మంత్రివర్గాల రాజీనామా?

గాంధినగర్, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసు ఘన విజయం సాధించి తమ పార్టీ ఘోర పరాజయం పొందిన దృష్ట్యా తమ జనతా మంత్రివర్గం రాజీనామా చేయాలా లేదా అన్నదిలేదు ఢిల్లీలో నిర్ణయమవుతుందని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూబాయ్ పటేల్ విన్నవించడానికి వేర్కొన్నారు.

జనతాపార్టీ పార్లమెంటరీ బోర్డుతోను, జనతా కార్యవర్గంతోను సంప్రతించనిదే తాము ఈ నిర్ణయం తీసుకుంటామని మంత్రివర్గ సమావేశానంతరం ఆయనవెల్లడించారు.

## అన్నా డి. యం. కె. మంత్రివర్గ భవితవ్యం

మద్రాసు, జనవరి 9: అన్నా డి.ఎం. కె. లెజిస్లేచర్ పార్టీ సమావేశం మద్రాసులో జనవరి 10 వ తేదీన జరుగుతుంది. పద కొండవ తేదీన పార్టీ కార్యవర్గం సమావేశం జరుగుతుంది.

లోక్‌సభ ఎన్నికలలో పార్టీ దారుణంగా తుడిచిపెట్టుకుపోయిన పరిస్థితిని సమావేశంలో నిర్ధయిస్తారు. ప్రజల తీర్పు దృష్ట్యా అన్నా డి. ఎం. కె మంత్రివర్గం రాజీనామా చేయాలా అన్న విషయం కూడా సమావేశంలో చర్చిస్తారు.

తమిళనాడు జనతాపార్టీ కార్యవర్గం సమావేశం కూడా జనవరి 12న జరుగుతుంది.

1977 లోక్‌సభ ఎన్నికలలో అన్నా డి. ఎం. కె. కు 19 స్థానాలు రాగా ఈ పర్యాయం కేవలం రెండుస్థానాలు మాత్రమే వచ్చాయి.

## బీహార్‌లో మరికొన్ని ఫలితాలు

### గోదా

న్యూఢిల్లీ, జనవరి 9 · శ్రీ సమీనుద్దీన్ [ఇం.కాం] 30,800 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

### రోసేరా [షె. కు]

శ్రీ బలేశ్వర్‌రావు [ఇం కాం] జనతా[ఎస్] అభ్యర్థి శ్రీ రాంసేవక హజారీపై 18 వేల వోట్ల తేడాతో గెలుపొందారు.

### దర్భాంగ

శ్రీ హరినాథమిశ్రా[ఇం కాం] శ్రీ హుకుం దేవనారాయణ్ యాదవ్ [జనతా—ఎస్]పై గెలుపొంది ఎన్నిక అయినారు.

### పలామో

ఇం.కాం.కు చెందిన కువారి కమలాకుమార్ శ్రీ రాందేనీరావ్ [జనతా]పై 45,340 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

### గిరిధీ

బీహార్ మాజీమంత్రి శ్రీ బిందేశ్వరీదూబే [ఇం.కాం] సమీప ప్రత్యర్థి శ్రీ రాందాస్‌సింగ్ [జనతా]పై 26వేల వోట్లకు పయిగా మెజారిటీతో విజయం సాధించి ఎన్నికఅయినారు.

### సమాడా

ఇం.కాం. అభ్యర్థి శ్రీ కున్వర్‌రాం సమీప ప్రత్యర్థి శ్రీ నాథునీరాంను 3వేల పైచిలుకు తేడాతో వోడించి ఎన్నికయినారు.

### జంషెడ్‌పూర్‌లో జనతా గెలుపు

శ్రీ రుద్రప్రతాప్‌సారంగి [జనతా] సమీప ప్రత్యర్థి శ్రీ వి. జి. గోపాల్ [ఇం కాం]పై 78,459 వోట్ల తేడాతో విజయంపొంది ఎన్నిక అయినారు.

### నలందా

శ్రీ విజయకుమార్ యాదవ్ [సి. పి. ఐ], తమ సమీప ప్రత్యర్థి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ కాంగ్రెసు—యు] పై 62 వేల వోట్ల తేడాతో గెలుపొందారు.

### ఔరంగాబాద్ (బీహార్)

శ్రీ సత్యేంద్రనారాయణ్‌సిన్హా [జనతా], సమీప ప్రత్యర్థి శ్రీ సిద్ధనాథ్ సింగ్[ఇం.కాం]పై 1 74 లక్షల వోట్ల అధిక్యతతో గెల్చి ఎన్నికోబడ్డారు.

### మహారాజా గంజ్

శ్రీ కృష్ణప్రసాద్‌సింగ్ [ఇం.కాం] గెలుపొందారు

### పూరియా

లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ నిత్యానంద్ ఆర్యపై శ్రీమతి మాధురీసింగ్ [ఇం.కాం] గెలుపొంది లోక్‌సభకి ఎన్నిక అయినారు.

### భాగల్పూర్

మాజీకేంద్ర సహాయమంత్రి శ్రీ భగవత్ జా ఆజాద్ [ఇం.కాం] సమీప ప్రత్యర్థి శ్రీ జోగేశ్వర్‌మండల్[లోక్‌దళ్]పై 76,685 వోట్ల తేడాతో గెల్చి ఎన్నిక అయినారు.

### కటిహార్

శ్రీ షాతారిక్ అన్వర్ [ఇం.కాం] ఎన్నిక అయినారు. బీహార్ అసెంబ్లీకి అన్వార్ నియోజకవర్గం నుంచి ఉపఎన్నికలో శ్రీ అరుణకుమార్‌సింగ్ [ఇండిపెండెంట్] సమీప ప్రత్యర్థి శ్రీ అర్జున్ ప్రసాద్‌సింగ్ [సి.పి. ఐ]పై 12 వేల వోట్ల మెజారిటీతో గెలుపొంది బీహార్ అసెంబ్లీకి ఎన్నిక అయినారు.

# హౌరాలో సమర్ ముఖర్జీ గెలుపు

కలకత్తా, జనవరి 9 . హౌరా నియోజక వర్గంనుండి మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సమర్ ముఖర్జీ తన సమీప కాంగ్రెసు[ఐ] ప్రత్యర్థి శ్రీ నిత్యానందడే పై 56,616 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

హుగ్లీ నియోజక వర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ రూప్‌చంద్‌పాల్ 78 వేల మెజారిటీతో ఉన్నారు.

ఆరాంబాగ్ నియోజక వర్గంలో జనతా నాయకుడు శ్రీ పి. సి. సేన్ మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ బి. కె. మోడక్ చేతిలో 43 వోట్ల తేడాతో వోడిపోయారు.

కృష్ణనగర్ నియోజక వర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ రేణుపాద దాస్ 48 వేల వోట్ల అధిక్యతతో ఉన్నారు.

నవద్వీప్ నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ బి. జి. గోస్వామి 47 వేల వోట్ల అధిక్యతతో ఉన్నారు.

మాల్దా నియోజక వర్గంలో కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ ఎ. బి. ఎ. గని 7126 వోట్ల అధిక్యతతో ఉన్నారు.

బూర్దాన్ పార్లమెంటరి నియోజక వర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ సిశీల్ కుమార్ భట్టాచార్య 1,19,727 వోట్ల మెజారిటీతో ఎన్నికయారు.

### బలూరి ఘాట్‌లో ఆర్. ఎస్. పి.

బలూర్ ఘాట్ నియోజకవర్గంలో ఆర్. ఎస్. పి. అభ్యర్థి శ్రీ పాల్ బర్మన్ 80, 328 వోట్ల మెజారిటితో ఎన్నికయారు.

కాంథి నియోజకవర్గం నుండి మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ మదీర్ గిరి 89,800 మెజారిటీతో గెలుపొందారు.

ఉలుబెరియా నియోజకవర్గం నుండి మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ పాన్జిన్‌మొల్లా 1,41,078 వోట్ల అధిక్యతతో ఎన్నికయ్యారు.

దుర్గాపూర్ నియోజక వర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ కృష్ణచాంద్ర హాల్దేర్ 95,187 వోట్ల అధిక్యతతో గెలుపొందారు

### త్రిపుర తూర్పు మార్క్సిస్టు

త్రిపుర తూర్పు నియోజకవర్గం నుండి మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ బజబన్ ర్యాంగ్ 93,906 వోట్ల అధిక్యతతో గెలుపొందారు.

# పంచాయితీ ఎన్నికలు వాయిదా అనివార్యం?

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 9 : గతంలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గాకుండా గ్రామపంచాయితీలు పంచాయితీ సమితులకు ఎన్నికలు కొద్దికాలం వాయిదా పడే సూచనలు కన్పిస్తున్నాయి

# ఆఫ్ఘన్ సమస్య సమితి సర్వప్రతినిధి సభకు నివేదన: ఏబంధ దేశాల కృషి

న్యూయార్క్, జనవరి 9 : ఆఫ్ఘనిస్తాన్ సమస్యపై చర్చించడానికి ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించడానికి కృషి చేయవలసిందిగా ఆరు ఏబంధ దేశాల సమితిలోని తమ ప్రతినిధులకు ఆదేశాలు పంపాయి.

ఈ దేశాలు ఫిలిప్పీన్స్, జమైకా, బంగ్లాదేశ్, నైజీరియా, ట్యునీషియాలు.

భద్రతామండలిలో రష్యా వీటో చేసిన తర్వాత మండలి సమావేశం వాయిదా పడింది.

రష్యా వీటో చెయటం సమితి ప్రణాళికా సూత్రాలను అగౌరవపరచడమేనని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి విమర్శించారు.

పాకిస్తాన్ గనుక ఆయుధాలను అందనంగా సంపాదిస్తే తాము కూడా అదే ఎగా చేస్తామని ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను హెచ్చరించింది.

నిన్న భద్రతా మండలి సమావేశంలో ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధి మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా సైనిక జోక్యాన్ని నిరసిస్తూ, అక్కడ నుంచి రష్యా సేనలు వైదొలగాలని కోరుతూ బంగ్లాదేశ్ మోయిదు ఏబంధ దేశాలు తీర్మానం ప్రతిపాదించగా, రష్యా దాన్ని వీటో చేసింది.

భద్రతా మండలిలో ఏబంధ దేశాల తీర్మానానికి అనుకూలంగా 13 దేశాలు వోటు చేశాయి. కాగా రష్యా, తూర్పు జర్మనీలు వ్యతిరేకించాయి.

## చైనా ప్రధాని విమర్శ

ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా జోక్యం పూర్తి దురాక్రమణ జరిపినట్లే ఇకనైనా గుర్తించాలని, ఒక ఏబంధ దేశాన్ని ఆక్రమించుకొనడమేనని, చైనా ప్రధాని హువాకువోఫెంగ్ విమర్శించారు.

నిన్న పెకింగ్‌లో ఈజిప్టు ఉపాధ్యక్షుడి

(మిగతా 4 వ పేజీలో)

# రాజీనామా చేసేందుకు ఎం.జి.ఆర్. తిరస్కృతి

మద్రాసు, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికల్లో ఏ. ఐ. ఎ. డి. ఎం. కె. వైఫల్యం దృష్ట్యా తాను రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు తిరస్కరించారు.

శ్రీ రామచంద్రన్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు కోరుతున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాడవిడిగా పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి, అసెంబ్లీ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు ప్రజల తీర్పులో తేడా ఉంటుందని చెప్పారు.

తమ పార్టీ పోటీ చేసిన 24 లోక్‌సభ నియోజకవర్గాలలో [144 అసెంబ్లీ స్థానాలు] తమ పార్టీకి 48 లక్షల వోట్లు వచ్చాయని, ఇంతేకాక ఇప్పుడు జరిగిన అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలలో ఏ. డి. ఎం. కె. ఒక స్థానం, దాని మిత్ర పక్షమైన సి. పి. ఎం. ఒక స్థానం గెలుచుకొన్నాయని ఆయన తెలియజేశారు.

శాసనసభలో ఎ. డి. ఎం. కె. విశ్వాస ప్రకటన పొందుతుందా అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి దానిని త్రోసిపుచ్చారు.

1977లో 200 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీకి 52 లక్షల వోట్లు వచ్చాయని, ఇప్పుడు వచ్చిన వోట్లతో పోల్చి చూస్తే తమ పార్టీ ప్రజాదరణ కోల్పోలేదని ఎవరయినా ఎలా అనగలరని శ్రీ రామచంద్రన్ అన్నారు.

శ్రీమతి గాంధీ పేరు ప్రతిష్టంపై శ్రీ ఆర్స్ అధికారంలోకి వచ్చాడని చెప్పుకోవచ్చు. కాని 1977 అసెంబ్లీ ఎన్నికలనాటికి అన్నా డి. ఎం. కె. కు కాంగ్రెస్‌తో పొత్తు లేదని ఆయన స్పష్టం చేశారు.

## చలనచిత్రాలలో నటన: శ్రీ ఎం. జి. ఆర్. పునరుద్ఘాటన

మద్రాసు, జనవరి 9 : చలనచిత్రాలలో నటించడం తిరిగి ప్రారంభించాలన్న తన సంకల్పాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు పునరుద్ఘాటించారు.

చలనచిత్రాలలో నటిస్తానని, చిత్రనిర్మాణం చేయాని దర్శకత్వం బాధ్యతను కూడా స్వీకరిస్తానని, ఇతరులకు నటించడంలో తోడ్పడుతానని శ్రీ రామచంద్రన్ పత్రికా విలేకరులతో చెప్పారు.

అలా నటించకూడదనే శాసనం ఏమీలేదని, అవరోధాలు ఏమిటన్నా చలనచిత్రాలలో నటించడాన్ని తాను విడనాడనని అది తనకు చాల ఆసక్తికరమైన విషయమని ఆయన అన్నారు.

## కర్నాటకలో మద్దతు

(1 వ పేజీ తరువాయి)

నాయకులతో సంప్రతించే నిమిత్తం ఢిల్లీలో ఉన్నారు. మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే సావకాశాలు పరిశీలించడానికి ఆయనను గవర్నర్ ఆహ్వానించిఉన్నారు

అనుకున్న పథకం రూపుదాలిస్తే, కాంగ్రెస్ [ఐ] మంత్రివర్గాన్ని బలపరిచేవారిలో వారి 20 మంది లెజిస్లేటరులు చేరగలరని భావిస్తున్నారు.

# బీహారులో విశ్రా ఓటమి: బలిరాం భగత్ గెలుపు

పాట్నా, జనవరి 9 : 1977 లోక్‌సభ ఎన్నికలలో బీహారులో ఒక్క స్థానాన్ని కూడా సాధించలేకపోయిన కాంగ్రెస్ [ఐ] ఈసారి 29 స్థానాలలో విజయం సాధించింది 54 స్థానాలు గల బీహారులో ఇంతవరకూ 53 స్థానాల ఫలితాలు ప్రకటించారు. మిగతా రెండు స్థానాల ఫలితాలు నేటి సాయంత్రం ప్రకటించబడలాయని ఆశించబడుతోంది.

కాంగ్రెస్ [ఐ]కి 29 స్థానాలు, జనతా పార్టీకి 8, జనతా [ఎస్]కు 5, సి పి ఐ. కి 4, కాంగ్రెస్ [యు]కి 4, జర్కండ్‌పార్టీకి ఒకటి, ఇండిపెండెంట్‌లకు రెండు స్థానాలు లభించాయి.

ఎన్నికలలో బీహారు నుండి పోటీ చేసి ఓడిపోయిన ప్రముఖులలో విదేశాంగ మంత్రి శ్రీ శ్యామనందన్‌మిశ్రా [జనత—ఎస్] శ్రీ రామానంద్‌తివారి [జనతా], శ్రీ రామానరేశ్‌సింగ్ [జనతా ఎస్.] ఉన్నారు.

బేగుసరాయ్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన శ్రీ ఎస్. ఎన్. మిశ్రాపై కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీమతి కృష్ణసాహి 1.80 లక్షల మెజారిటీతో గెలుపొందారు.

బక్సర్ నియోజకవర్గంలో శ్రీ రామానంద్‌తివారిని ప్రొ. కె తివారి 31 వేలకు పైగా వోట్ల మెజారిటీతో వోడించారు.

బిక్రంగంజు శ్రీ రామానందేశ్వర్ సింగ్ కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ రామేశ్వర్‌సింగ్‌చేతిలో 21 వేల ఓట్ల తేడాలో వోడిపోయారు.

లోక్‌సభ మాజీ సభాపతి శ్రీ బలిరాం భగత్ [అర్సు కాంగ్రెస్] సీతామార్హి నుండి శ్రీ బాగున్ సుంబ్రాయ్ [జనతా] సింగ్‌భమ్ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు

కుంటియా నియోజకవర్గంలో మాజీ ఇండ్ అభ్యర్థి శ్రీ ఎస్. ఇ. హెంరోం మాజీ కేంద్ర సహాయమంత్రి శ్రీ కరియా ముండా [జనతా]ను వోడించారు.

బీహారులోని గయ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీరాంస్వరూప్‌సింగ్ ఎన్నికయ్యారు.

సమస్తీపూర్ నియోజకవర్గం నుండి జనతా [ఎస్] అభ్యర్థి ప్రొ. లలిత్‌కుమార్ మెహతా ఎన్నికయ్యారు.

భాగల్‌పూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ భగవత్ ఝా ఆజాద్ ఎన్నికయ్యారు.

పాత్రా నుండి కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ రంజిత్ సింగ్ ఎన్నికయ్యారు.

పాలము నియోజకవర్గం నుండి కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి కుమారి కమలాకుమారి ఎన్నికయ్యారు.

బిహార్ నుంచి లోక్‌సభకు గల 54 స్థానాలలోను 53 స్థానాల ఫలితాలు తెలిశాయి. ఇందిరాకాంగ్రెస్ 29 స్థానాలు సంపాదించుకుని తిరిగి ఈ రాష్ట్రంలో నిలదొక్కుకుంది. 1977 ఫలితాల తీరుకు సంబంధం లేకుండా ఈ పర్యాయం ఫలితాలువచ్చాయి.

ఉత్తరబిహార్‌లోని సహర్సా నియోజకవర్గం ఫలితం మాత్రం తెలియవలసి ఉంది లోక్‌దళ్ — కాంగ్రెస్[ఐ] అభ్యర్థుల పరిస్థితి కొద్ది తేడాతో అటుయిటుగా ఉంది ఈ నియోజకవర్గంలోని ఆరు పోలింగ్ కేంద్రాలలో మళ్లీ తిరిగి పోలింగ్ జరిపారు లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ వినాయకప్రసాదయాదవ్ కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ కమలనాథ్ ఝా పై 223 వోట్ల మెజారిటీతో ఉన్నారు

చరణసింగ్ మంత్రివర్గంలో సహాయ మంత్రిగా పనిచేసిన శ్రీ ధనిక్‌లాల్ మండల్ దర్భంగా పూర్ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

మాజీమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ శ్రీ దిగ్విజయ నారాయణసింగ్ పై గెలుపొందారు

శ్రీ జగజీవన్‌రామ్ కూడా 51 వేల వోట్ల మెజారిటీతో మాత్రమే గెలుపొందారు

## కేంద్ర మంత్రి కరణ్‌సింగ్ ఎన్నిక

జమ్ము, జనవరి 9 : జమ్ము— కాశ్మీర్ లోని పూంఛ్‌పూర్ నియోజక వర్గం నుండి కేంద్ర విద్యామంత్రి డా కరణ్‌సింగ్ [అర్సు కాంగ్రెస్] లోక్‌సభకు ఎన్నికయ్యారు ఆయనకు సమీప ప్రత్యర్థి శ్రీ డి డి టాకూర్ [కె ఎస్ ]పై 64 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## కాకినాడ వద్ద లారీ ఢీకొని కార్మికుని మృతి

కాకినాడ, జనవరి 9 : కాకినాడ, సామర్లకోట రోడ్డులో గల ఎల్లాప్‌నగర్ సమీపంలో ప్యాక్టరీలో పనిచేసే స్టీల్‌పై లిరిగి మన్నున్న ముగ్గురు కార్మికులకు గతిరాత్రి ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొడడంలో అర్జా త్రిమూర్తులు[23సం] లనే వ్యక్తి అక్కడి కక్కడే మరణించాడు.

మిగిలిన ఇద్దరిలో కాకినాడ శ్రీ మన్నారాయణమూర్తికి తొడమీదా, కుడి మణికట్టుచోట గాయాలు తగిలాయి, మూడవ కార్మికుడు చొళిపూడి లక్ష్మణరావుకు కూడా గాయాలు తగిలాయి. చనిపోయిన త్రిమూర్తులు కాకినాడ కొండయ్యపాలెం వాస్తవ్యుడు. ఇతనికి భార్య, 3సం, 1 సం వయసుగల ఆడపిల్లలుఉన్నారు.

కాకినాడ పట్టణ డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. నాగభూషణరావు సమీక్షణలో 2వ టవున్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. కె జి మల్లీశ్వరరావు సహకారంతో సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. ఎల్. ఎన్. మూర్తి కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

—:o:—

## డి. ఎం. కె. పార్లమెంటరీ నాయకుడుగా శ్రీ మురసోలిమారన్

మద్రాసు, జనవరి 9 : డి. ఎం. కె. అభ్యర్థులుగా లోక్‌సభకు కొత్తగా ఎన్నికయిన సభ్యుల సమావేశం నేడిక్కడ జరిగింది పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా రాజ్యసభసభ్యుడు శ్రీ మురసోలిమారన్ ఎన్నికయ్యారు.

లోక్‌సభలో డి. ఎం. కె. వర్గం నాయకుడుగా శ్రీ జి. లక్ష్మణన్‌ను ఎన్నుకున్నారు. ఉపనాయకుడు శ్రీ సి. టి. దండపాణి ఎన్నికయ్యారు

శ్రీ మాయదేవర్ పార్థిబన్‌గాను, డిప్యూటీ విప్‌గా శ్రీ తజై కరుణానిధి వ్యవహరిస్తారు.

శ్రీ ఎన్. ఎన్ కె. సత్యేంద్రన్ శ్రీ ఎం. కందస్వామి కార్యదర్శులుగానూ శ్రీ కె. మురుగయన్, శ్రీ కె. నటరాజన్‌లు కోశాధికారులుగా వుంటారు.

ఎన్నికలలో డి. ఎం. కె 16 స్థానాలకు పోటీ చేసి అన్నింటిని గెలుచుకున్నది.

—:o:—

## 'ప్రజల తీర్పును శిరసావహిస్తాము': వెంగళరావు వ్యాఖ్య

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 9 : లోక్‌సభ ఎన్నికలలో ప్రజల తీర్పును శిరసావహిస్తామని మాజీ ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు ఎన్నికల ఫలితాలను గురించి వ్యాఖ్యానించారు.

ఈ విజయం శ్రీమతి ఇందిరాగాంధి వ్యక్తిగతంగా సాధించినదేనని, దానికి చిరుదుమరొకరికి చెందనవసరం లేదని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది జాగరూకతతో పనిచేస్తూ వుండాలని ప్రజలకు అప్పుడే మేలు జరుగగలదని తాము ప్రతిపక్షంలో ప్రజాసేవ చేస్తూ వుండగలమన్నారు.

తమపార్టీ తరపున ఎన్నికైన కేంద్ర మంత్రి శ్రీ కిశోర్‌చంద్రదేవ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

## వెండి-బంగారం ధరలు తగ్గుముఖం

ముంబాయి, జనవరి 9 : నేడు వెండి, బంగారం ధరలు బాగా తగ్గుముఖం పట్టాయి వెండిధర 670 రూపాయలు తగ్గింది. పసిడి ధర రు 3500గా ఉంది

స్వచ్ఛమైన బంగారం పది గ్రాములకు రు 150 తగ్గింది. పది గ్రాముల ధర రు. 1460గా ఉంది.

వెండి బంగారంకు మార్కెట్‌లో గిరాకీ లేకపోవడం, పాత ఆభరణాలు విక్రయానికి మార్కెట్‌లోకి ఉత్తరాదిన ఎక్కువగా రావడం ఈ తగ్గుదలకు కారణంగా వాణిజ్య వర్గాలవారు పేర్కొంటున్నారు

పాది వెండి పదిగ్రాములు నేడు రు. 35 50గా ఉంది నిన్న చిల్లర ధర రు. 42.20.

ఆభరణాల బంగారం చిల్లరధర గ్రాము రు 135 గా ఉంది. నిన్నటిరోజున రు. 148.75.

# సుస్థిర ప్రభుత్వానికి మార్గం

## — ఇం. కాం. విజయంపై జనార్దన రెడ్డి ప్రకటన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 9 : దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా శ్రీమతి ఇందిరాగాంధి పార్టీకి అఖండ విజయాన్ని ఇచ్చిన ప్రజకు రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి, ధన్యవాదాలు తెలియజేశారు.

జనతా పరిపాలనలో విసుగెత్తిన ప్రజ తమ మనోవాంఛితాన్ని వెల్లడించటానికి అవకాశం కోసం, ఎదురుచూస్తూ వుండినారని, అవకాశం వచ్చిన వెంటనే శ్రీమతి ఇందిరాగాంధి ఒక్కరే దేశాన్ని సమర్థవంతంగా ధైర్యంగా, ఎరిపాలించగలరనే దీమాను వెల్లడించారని ఆయన అన్నారు.

ప్రజల నాడి గ్రహించిన తాము యీ అఖండవిజయం రాగలదని ముందే చెప్పామన్నారు.

## సరైన తీర్పు ఇచ్చారు

దేశీయ వైద్యశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి తగినట్లు అధికసంఖ్యాక సభ్యులను లోక్‌సభకు పంపి, ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని అన్నారు.

ప్రతిపక్షాలు చేసిన సత్యదూరమైన ప్రచారం నమ్మక ప్రజలు యథార్థాన్ని గ్రహించి, శ్రీమతి ఇందిరాగాంధిని, ఆమె పార్టీని, ఎన్నికలలో నెగ్గించినందులకు, ధన్యవాదాలు చెప్పారు.

—ooo—

## గుంటూరు జిలా జనతా అధ్యక్షుని రాజీనామా

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జనవరి 9 : గుంటూరు జిల్లాలో గత లోక్‌సభ ఎన్నికలలో జనతా పార్టీ వైఫల్యం దృష్ట్యా జిల్లా జనతా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ జి. గంగాధరరెడ్డి బుధవారంనాడు ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

## నిశ్శంకరావు వెంకటరత్నం రాజీనామా

జనతా పార్టీ రాష్ట్రనాయకత్వం తమ నాయకత్వాన్ని స్వార్థ ప్రయోజనాలకు వినియోగించు కున్నందుకు నిరసనగా జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినట్లు మాజీ శాసన సభ్యుడు శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం బుధవారంనాడు ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరే పార్టీలోను తాను చేరదలచలేదని ఆయన అంతులో పేర్కొన్నారు.

# ఇం. కాం.కు $\frac{2}{3}$ మెజారిటీ

(1 వ పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్‌లో ఒక దానిలోనూ ఎన్నికలు రద్దు చేయబడ్డాయి

నేడు ఎన్నిక అయిన ప్రముఖులలో జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ [లోక్‌దళ్], హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్, సమాచార ప్రసార శాఖ మాజీ ఉపమంత్రి శ్రీ ధర్మ ఏర్‌సిన్హా ఉన్నారు.

ఇ సరాతతుల్లైన ప్రముఖులలో, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ శ్యామనందన్ మిశ్రా, కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ శాఖ సహాయమంత్రి శ్రీమతి రసిదా బేగ్‌చౌధురి [ఎస్ కాంగ్రెస్] ఉన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత క్రింది పార్టీ [ఇం కాం]విజయం హెచ్చుగా ఉన్నప్పటికీ 1971లో జరిగిన ఎన్నికలలో ఆమె సంపాదించ గలిగినన్ని స్థానాలు సంపాదించగలదో లేదో చెప్పజూడాలి

1971లో మొత్తం లోక్‌సభ స్థానాలు 518 మాత్రమేఉండగా అందులో 352 స్థానాలు అధికారపక్షం పోటీకించుకో గలిగినది.

ఇప్పుడు 522 స్థానాల ఫలితాలు వచ్చాయి. అందులో సుమారు 349 స్థానాలు ఇం కాం గెలుచుకున్నది. అయితే పశ్చిమ బెంగాల్‌లో, హర్యానా నాయకత్వంలో కాంగ్రెస్ పక్షాలు [ఫ్రంటు] అత్యధిక స్థానాలలో గెల్చుకొని విజయపరంపర సాగిస్తున్నది. ఇంకా ఫలితాలు ఆ రాష్ట్రంలో తెలియాలి. శ్రీమతి గాంధి పార్టీ ఏ నియోజక వర్గంలోనూ పశ్చిమ బెంగాల్‌లో అధికృతలోలేదు. సూదుస్థానాలు కూడా ఆ రాష్ట్రంలో ఇం కాం కు లభించలేదు. అయితే శ్రీమతి గాంధి ఆమెతనాదు తమ పార్టీలో భాగస్వామి పక్షం డి. ఎం. కె. 16 స్థానాలు సంపాదించటంతోను, ఇంకా 12 లోక్‌సభ స్థానాలలో అస్సాంలో ఎన్నికలు జరుగనున్న దృష్ట్యాను,ఇంకా పశ్చిమ బెంగాల్ లోనేగాక మరో 5 చోట్ల వోట్ల ఫలితాలు తెలియవలసి ఉన్నందున 2 3వంతు సభ్యుల మద్దతుఆమెపార్టీకి రావడంతేలికఅని చెప్పవచ్చు.

కిందటిసారి ఎన్నికలలో 298 స్థానాలు సాధించిన జనతాపార్టీ, అందులో నుంచి చీలిపోయిన జనతా[ఎస్] ఇప్పుడు రెంటికీ కలిపి 73 స్థానాలు చేజారాయి. అయితే ఆ రెంటికీ వచ్చిన వోట్ల శాతం, ఇం. కాం కు వచ్చిన వోట్ల శాతం పరిశీలిస్తే, జనతాలోని రెండుభాగాలు కలిసి వుంటే మంచి మెరుగైన ఫలితం సాధించి గలిగేవని చెప్పబడుతున్నది.

## విజయోత్సవాలు

ఇదిలా ఉండగా ఢిల్లీలో, బెంగాలు, పంజాబు, కార్లు, మోటారు సైకిళ్లపై ఊరేగింపుగా శ్రీమతి గాంధి నివాసం దగ్గరకు చేరుతున్నారు. కొన్ని చోట్ల ఢిల్లీలో, పంజాబులో బంగ్రా నృత్య కళాకారులు వున్నారు.

కాశ్మీర్, అంతర్జాతీయ నాయకులనుంచి శ్రీమతి గాంధి కేంద్ర సంస్థలో అభినందన సందేశాలు వస్తున్నాయి. ప్రధాన పదవి నుంచి వైదొలగిన శ్రీ చరణ్‌సింగ్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా, రష్యాలో భారత రాయబారి శ్రీ ఎం. కె నెహ్రూ, పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్ శ్రీ ధర్మవీర్, స్పెయిన్, నెదర్లాండ్స్ రాయబారులు శ్రీమతి గాంధిని అభినందించిన వారిలో వున్నారు.

## భవనం వెంకట్రాం వ్యాఖ్య

# ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో స్వర్ణయుగం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జనవరి 9 : లోక్‌సభఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధి విజయం ప్రపంచ ప్రజాస్వామిక చరిత్రలో స్వర్ణయుగంగా రాష్ట్ర విద్యామంత్రి, గుంటూరుజిల్లాలో ఇందిరాగాంధి కాంగ్రెసు ఎన్నికల వ్యూహరచయిత శ్రీ భవనం వెంకట్రాం నిన్నఇక్కడ పేర్కొన్నారు.

శతాబ్దాల చరిత్రకల ప్రజాస్వామ్యంలో నాయకులు వోడిపోవడం తిరిగి గెలవటం అనేది సహజం కావచ్చు. అయితే ఒకసారి ఎన్నికల్లో ద్వారా దుష్ప్రచారం ద్వారా వోడింపబడిన నాయకురాలు తిరిగి చరిత్రాత్మక విజయం సాధించడం అనేది శ్రీమతి ఇందిరాగాంధి లోనే ప్రారంభమయింది ఇంతటి చరిత్ర సృష్టించ కారణమయిన కోట్లాది శ్రామిక వోటర్లకు ఇవే నా నమోవాకాలు'' అని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరాకాంగ్రెసు ఘన విజయం గురించి ఆయన ప్రస్తావించి, ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఆయన నాయకత్వంలో గల మంత్రివర్గం ఆర్థిక సామాజిక రంగాలలో అసమాన అభ్యుదయ సంస్కరణాత్మక కార్యక్రమాలు పరంపరగా నిర్వహించి పేదలకు పెన్నిధి ఇందిరాకాంగ్రెసు అని నిరూపించ బడటమే ఈ విషయానికి కారణం అని ఆయన వివరం చేశారు.

గుంటూరు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలోనూ ఇందిరాకాంగ్రెసు అభ్యర్థులను గెలిపించినందుకు పోటర్లకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా అభివాదాలు తెల్పారు.

## దక్షిణాదిలో కాంగ్రెసు(ఐ)కి ఓట్లు

(1 వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టులలో పొత్తు పెట్టుకుని మార్క్సిస్టులు ప్రయోజనం పొందారు. ఏడు స్థానాలకు పోటీచేసి ఆరుస్థానాలు గెలుచుకున్నారు.

1977 లో మార్క్సిస్టులకు ఒక్క స్థానం కూడా లభించలేదు. వేరే ఫ్రంటులో ఉన్న కమ్యూనిస్టులు నాలుగు స్థానాలకు పోటీచేసి నాలుగుస్థానాలను గెలుచుకున్నారు

కాంగ్రెసు [యు] ప్రతిష్ఠ దక్షిణాదిన బాగా దెబ్బతిన్నది. కంప్యూటర్ లెక్కల ప్రకారం వాలుగు రాష్ట్రాలలోని 129 స్థానాలలోను కాంగ్రెసు [యు] కు ఏడు శాతం వోట్లు మాత్రమే వచ్చాయి.

హాయిని గొల్పే ఆ కొత్తదనం—
వాడి చూడటమే మరి దానికి నిదర్శనం.

దాగుపాడిన నీళ్ళ మీద బల్లండి. దాని మధ్య బినాకా టూప్ గ్రావకం ఒక చుక్క బల్లండి. బినాకా టూప్ వింత త్వరగా అన్ని వైపులకి వ్యాపించి నీళ్ళలోని మురికినంతా పక్కపక్కకి నెట్టుతూ నీటిని స్వచ్ఛంగా శుభ్రంగా ఎలా చేస్తుందో మీరే చూడండి.

మీ నోటిలో కూడా బినాకా టూప్ సరిగ్గా ఇలాగే పనిచేస్తుంది. దాని లోని చెదరలు వ్యాప్తించేందే ప్రత్యేకమైన పదార్థమే నోటిలో నలు మూలలా జిట్టే వ్యాపించి దంతకణాన్ని కలిగించే సూక్ష్మ క్రిములను నిర్మూలించి నోటినుండి దుర్వాసనలు రాకుండా కాపాడుతుంది.

బినాకా టూప్
టూత్ పేస్ట్

మీకు సంపూర్ణ నోటి రక్షణ నిస్తుంది.

ARMS-CBT-1-81-78-TL

## గంటల పంచాంగం

శ్రీ సిద్ధార్థనామ సం. శోభ. బ. అష్టమి: 1980వ సం. జనవరి 10 గురువారం గురు: బ. అష్ట: తె 6.24 వా. వ. 12.21, వర్జ్యం: రా 9.12 మొదలు 10.58 వరకు.

1980వ సం. జనవరి 11 శుక్రవారం శుక్ల నవమి: 24.00, చిత్రా: వ 2.54, వర్జ్యం: రా 8.57 మొదలు 10.41 వరకు,

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియమునాన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ సిద్ధార్థనామ సం. శోభ. బ. అష్టమి: గురువారం

## ఇస్లాం దేశాల ప్రయత్నం

ఇటీవలే మొరాకో రాజు హస్సన్ తమ విదేశాంగ మంత్రి శ్రీ హమీద్‌బౌసిత్తాద్వారా సౌదీ అరేబియా రాజు ఖలీద్‌కి ఒక సందేశం పంపారు. శ్రీ బౌసిత్తా ఈ సందేశాన్ని సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి రాజకుమారుడు సౌద్ అల్-ఫైజల్‌కి అందజేశారు. ఇది జరిగిన తరువాత సౌద్ అల్-ఫైజల్ ఒక ప్రకటన చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా సేనలు కలుగచేసుకోవటం వలన వచ్చే అపాయాన్ని ఎదుర్కొనటానికి మహమ్మదీయ దేశాల వారు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయనఅన్నారు మక్కాలో అఖిల ప్రపంచ మహమ్మదీయసమావేశం యొక్క కార్యదర్శి షయిమ్ మహమ్మద్ అలీ మరొక ప్రకటన చేశారు ఇస్లాం దేశాలు ఆఫ్ఘనిస్థాన్‌లో విదేశ చర్యలని ఎదుర్కొంటున్న "ముజాహిదీన్" లేదా మహమ్మదీయ వీరులకి సహాయం చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ ప్రకటనని ఆయన పాకిస్తాన్ టెలివిజన్‌ద్వారా చేశారు రష్యాలో అధికారంలో ఉన్నవారు పాతకాలం నుంచి వస్తున్న మతాలని గురించారు. కాని విదేశాలలో అవసరాన్నిబట్టి రష్యా నాయకులు, వారిని గౌరవించే విదేశీయులు కొందరు తీవ్ర మతాభిమానుల పక్షం వహిస్తూ ఉంటారు. భారతదేశంలో కమ్యూనిస్టు ప్రముఖులు మహమ్మదీయ మతాభిమానులతో చేతులు కలిపిన సందర్భాలూ ఉన్నాయి కొన్ని మతాల సిద్ధాంతాల ప్రకారం ఇతర మతాలకి చెందిన వారికి ముక్తి ఉండదు. ఇటువంటి సిద్ధాంతాలని ఆవేశంతో స్వీకరించేవారికి పరమత సహనం ఉండటం కష్టం. కాలానుక్రమంగా వచ్చే మార్పులని కొన్ని తమ మత విశ్వాసాలకి విరుద్ధమయినవని గ్రహించే వారిలో అయోతుల్లా ఖొమియెనీ ప్రముఖులు లిబియా పాలకుడు కార్నెల్ గడాఫీ కూడా తీవ్ర మతాభిమానే పాకిస్తాన్ నియంత జనరల్ జియా సంగతి వేరే చెప్పనక్కరలేదు. ఉత్తర ఆఫ్రికా, పశ్చిమ ఆసియా దేశాలు, భారత ఉపఖండం, మలేసియా, ఇండొనీసియాలలో మహమ్మదీయుల సంఖ్య ఎక్కువ. సోవియట్ యూనియన్‌లో సయితం మహమ్మదీయులు చాలామందే ఉన్నారు. వీరి జనాభాఒక నాటికి సోవియట్ యూనియన్‌లో ఇతర మతాల వారిని మించుతుందని కొందరు అంచనాలు వేస్తున్నారు. పశ్చిమ ఆసియాలో కమ్యూనిస్టులు బలపడరాదని అమెరికా సంయుక్త రాష్ట్రాలు తీసుకున్న చర్యలు ఫలించాయనటానికి వీలు లేదు. కొన్ని దేశాలలో మార్క్సిస్టులమని చెప్పుకునేవారు అధికారంలో ఉన్నారు. అయోతుల్లా ఖొమియెనీ లాంటి వారు పడిపోయినప్పుడు వామపక్షం వారమని చెప్పుకునే వారు వారి స్థానాన్ని ఆక్రమించినా ఆశ్చర్యం లేదు. బంగ్లాదేశ్‌ని ఏలుతున్న వారు చీనాకి దగ్గిరగా ఉంటున్నారు. రష్యావత్తె చీనా[టిబెట్టుని మినహాయిస్తే] పక్కదేశాలని కైవసం చేసుకొనలేదు. కాని ముందు ముందు ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పలేము. ఆఫ్ఘనిస్తాన్ కూడా కొన్ని మధ్య ఆసియాలో దేశాలవలనే పూర్తిగా రష్యా అదుపులోకి వెళ్లిపోతే ఆసియాలో అత్యంత మార్పులు రావచ్చు. నియంతృత్వాలు కొనసాగే దేశాలలో ఎప్పుడు ఎవరు పోయి ఎవరు వస్తారో చెప్పటం కష్టం. తీవ్ర మతాభిమానాలుకల నియంతలు ఉండటం అందరికీ ప్రమాదమే. ఇంతదాకా ఉదాసీనంగా ఉంటూ వచ్చిన రష్యా అయోతుల్లా ఖొమియెని, ఇతర మహమ్మదీయ దేశాల నాయకులు చేసే పచారాన్ని సహించలేక ఇకేదయిన చర్యలు తీసుకుంటే పశ్చిమ ఆసియాలో పెద్ద సంచలనాలు చెలరేగవచ్చు. మహమ్మదీయ దేశాల వారు ప్రస్తుతం అమెరికా పట్ల కూడా ఆగహాన్ని చూపిస్తున్నారు కనుక భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు రాగలవో వేచిచూడాలి.

# రైతులకు ప్రత్యేక బ్యాంకు

ప్రపంచంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పదిదేశాలలో భారత దేశం ఒకటి అయినప్పటికీ మనదేశం వ్యవసాయిక దేశమనే చెప్పాలి జాతీయ దాయంలో నూటికి 49 వంతులు వ్యవసాయ రంగంనుండి సమకూరుతున్నది అంటేకాక అనేక పరిశ్రమలు ముడి పదార్థాలకొరకు వ్యవసాయ రంగం మీద ఆధారపడి వున్నాయి. అయితే గత ముప్పయి సంవత్సరాలలో రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగయినట్టు కన్పించడంలేదు. పై పెచ్చు రైతుల ఆదాయం తగ్గిపోయి చాలా మంది కూలీలుగా మారుతున్నారు. 1961 నుంచి 1971 వరకు పదేళ్ల కాలంలో దేశంలో రైతుల సంఖ్య 51 నుంచి 43 శాతానికి తగ్గింది. అదే కాలంలో వ్యవసాయ కూలీల సంఖ్య 17 నుంచి 26 శాతానికి పెరిగింది. ఇది విచారించదగిన విషయం. వ్యవసాయ రంగానికి ప్రణాళిక ద్వారా నిధులు అందుతున్నప్పటికీ, అవి ప్రాజెక్టుల నిర్మాణానికి, నీటి పారుదల సౌకర్యానికి, ఎరువుల ఉత్పత్తి చేసే కర్మాగారాల నిర్మాణానికి, వ్యవసాయ పరిశోధనలకు వినియోగించబడుతున్నాయి. రైతులకు అవసరమయిన ఆర్థిక సహాయం మాత్రం అందడంలేదు.

1970 తరువాత వ్యవసాయ రంగంలో ఏరపరి సౌకర్యాలు పెరిగిన మాట నిజమే. జాతీయం చేయబడిన బ్యాంకులు గ్రామాలలో పనిచేస్తున్నాయి. ప్రోత్సాహగా గ్రామీణ బ్యాంకులు నెలకొల్పబడ్డాయి. సహకార బ్యాంకులు కూడా పనిచేస్తున్నాయి. అయితే వీటివలన పెద్ద పెద్ద భూస్వాములు, ధనిక రైతులు మాత్రమే అధికంగా లాభిస్తున్నారు. పేద్ద రైతులకు, సన్నకారు రైతులకు సక్రమంగా ధనసహాయం అందడంలేదు. ఇప్పటికీ అనేకమంది పేద రైతులు వడ్డీ వ్యాపారస్తుల మీద ఆధారపడుతున్నారు.

దేశంలో పరిశ్రమలకు ఆర్థిక సహాయంచేసే సంస్థలు చాలా వున్నాయి. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్మెంటు కార్పొరేషన్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, యూనిట్ ట్రస్టు, వాణిజ్య బ్యాంకులు మొదలగు సంస్థలు పరిశ్రమలకు విరివిగా ధన సహాయం చేస్తున్నాయి. ముడి సరుకును దిగుమతి చేసుకోవడానికి, తయారయిన వస్తువులను ఎగుమతి చేయడానికి మరికొన్ని సంస్థలు తోడ్పడుతున్నాయి.

అయితే రైతులకు అటువంటి సౌకర్యాలు వుండడంలేదు. బ్యాంకులు ఋణాలు యిస్తున్నప్పటికీ అవి స్వల్ప మొత్తాలనే చెప్పాలి. సహకార బ్యాంకులు గ్రామీణ ఋణ భారాన్ని తగ్గించడంలో విఫలమయ్యాయి. దేశంలో గ్రామీణ ఋణభారం 4000 కోట్ల రూపాయలవరకు ఉంటుందని [ఆల్ ఇండియా రూరల్ క్రెడిట్ రివ్యూ కమిటీ సర్వే] అంచనా. ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయదారులకు 800 కోట్ల రూపాయలు అవసరమని అధికారుల అంచనా. అందులో వాణిజ్య బ్యాంకులు రు 200 కోట్లు సమకూర్చగలుగుతున్నాయి.అంటే మిగిలిన మొత్తాన్ని వడ్డీ వ్యాపారస్తుల దగ్గరతీసుకొనవలసి వస్తున్నదన్నమాట. అంచేత రైతుల ఆర్థికావసరాలను పూర్తిగా పరిష్కరించబడాలంటే వీరికి ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సంఘం ఆమోదించింది. పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు తరహాలో ఏర్పాటు చేసే ఈ బ్యాంకు ప్రధానమంత్రి నవంబరు 16న కేంద్ర మంత్రివర్గం పరిశీలించగలదని కూడా ప్రధాని శ్రీచరణ్‌సింగ్ ఇటీవల ప్రకటించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే పార్లమెంటరుగినదే ప్రోత్సాగా ఆవిర్భవించబోయే వ్యవసాయాభివృద్ధి బ్యాంకు సన్నకారు, చిన్నకారు రైతులకు, పేద రైతులకు, కౌలుదారులకు, వ్యవసాయ కార్మికులకు, బలహీనవర్గాల వారికి, చేతివృత్తులవారికి ఎక్కువగా సహాయపడాలి. అంటేకాదు రైతులకు ఏ అదనపో డబ్బు అవసరమో గమనించి వెంటనే వారికి తోడ్పడాలి. ఈ బ్యాంకు ఎక్కువగా దీర్ఘకాలిక ఋణాలు మంజూరు చేయాలి. స్వల్పకాలిక ఋణాలు, మధ్యకాలికఋణాలు సహకార బ్యాంకులద్వారా, వాణిజ్య బ్యాంకులద్వారా రైతులు పొందగలరు. ప్రోత్సాహ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు ఇలోధికంగా సహాయపడాలి. ఈబ్యాంకు ఋణాలపై విధించే వడ్డీ రేటు కూడా పరస్పరం ఉండాలి ఋణాలు పొందే విధానాన్ని సరళం చేయాలి. రైతులకు యీ బ్యాంకు పట్ల విశ్వాసం కలిగేటట్లు చూడాలి. లయితే యీబ్యాంకు కూడా ధనిక రైతులకు, భూస్వాములకు, మాత్రమే సహాయపడే సంస్థగా మారకుండా జాగ్రత్తపడాలి.

—అన్నపరెడ్డి కృష్ణారెడ్డి.

## రాశిఫలం

10-1 1980 గురువారం

శకం 1901 ప్రమాదీ—20

* మేషం : ప్రశాంతి చిక్కనంతటి పని తొందరలుంటాయి. నూతనంగా చేసిన మార్పులు బాగా ప్రకాశింపగలవు. వ్యాపార దక్షతగలదు కాబట్టి, వృత్తి ఉద్యోగాలలో మీకు లోటు కనిపించదినం.

* వృషభం : విలాస వస్తు సేకరణకు అవకాశం గల దినం. ఆరోగ్యం బాగుంటుంది. బాగా కృషి చేయండి. మీకు అలవాటు గల విషయాలలో శ్రద్ధ తీసికొనటం జరిగితే లాభదాయకమే.

* మిధునం : మీకు ద్రవ్యాదాయం సంభవించే దినం, ప్రతి పని కూడ నిర్విఘ్నంగా నెరవేరగలదినం. ఆశించిన అయివోజు చేజిక్కించుకొనగలరు. రాజకీయ వాదులకు అభీష్టం నెరవేరగలదు.

* కర్కాటకం : ముఖ్య బంధువులు ఇల్లు చేరగలరు. పుత్రి పుత్రుల వివాహ విషయాన్ని గూర్చి చర్చింపగలరు. మీ ప్రజ్ఞ రాణించగలదినం. సంఘంలో, రచనా విషయంలో మీకు పేరు ప్రతిష్ఠలు అతిశయిస్తాయి.

* సింహం : మీ ఆరోగ్యం చూచుకోండి అధిక వ్యయం కూడా సంభవమయ్యే దినం. ఆప్తులవలన మేలు జరిగే అవకాశమున్నది. రాశిలోగల గురు, రాహు, కుజులవల్ల ఏ విషయంలో కూడ స్థిమితముండదు.

* కన్య : అనుకునేది ఒకటి, జరిగేది మరొకటిగా మీరే గ్రహింపగలరు. మనోభవాల కనుగుణంగా, ఏ పని జరుగకపోగా, ఆరోగ్య లోపం కూడా కనిపిస్తుంది.

* తుల: మీవ్యాపారలోపంలేదు. శక్తి సామర్థ్యాలకు యిబ్బందిలేదు. పెద్దల అండదండలకు లోపంలేదు, కాని ఆదాయం మాత్రం చాల స్వల్పంగా ఉండగలదు.

* వృశ్చికం : మీ ప్రతిభకు అనేక అవకాశాలు చిక్కుతాయి. ధనం ఏదో విధంగా చేతికందే అవకాశమున్నది వ్యాపార లాభమున్నది. చిన్న ప్రయాణం చేయవలసి వస్తుంది.

* ధనుస్సు : రాశికి దశమంలోగల గ్రహాలు, మనశ్శాంతిని చెడగొట్టగలవు. జాగ్రత్త. వృత్తి ఉద్యోగాలలో ఫలితం సామాన్యం. రాజకీయ వాదులు జాగ్రత్తగా ఉండవలసినకాలం.

* మకరం : ఏ విషయంలో కూడా మీరు అధిక శ్రద్ధ చూపగలరు. అందుచేత, మీకు ద్రవ్యానుకూలతలో లోపం సంభవించదు. కాని, చోర బాధ ఉండగలదు. జాగ్రత్తగా ఉండండి.

* కుంభం : పదిమందిలో పేరుపెంపొందే అవకాశమున్నది ధన ధాన్య సేకరణకు అవకాశంగలదు. ఆరోగ్యలోపం మాత్రం కనిపించక తప్పదు.

* మీనం : మీ సాహిత్య రంగ కృషి ఫలవంతం. మీ వృత్తి ఉద్యోగాలలో సర్వాను కూలత సంభవం. మీ మాటకు విలువ పెరిగి, సంఘ గౌరవం, రాజకీయంగా మీకు మాత నావకాశాలుంటాయి.

విద్వాన్ కోటనత్యారంగయ్యశాస్త్రి

## అరణ్య కాండ

* యామిజాల పద్మనాభస్వామి *

43వ సర్గ

ఇహాశ్రమ పదే సస్మాకం
బహవర పుణ్య దర్శనాః
మృగా శ్చరంతి సహితాః
చమరా స్సృమరాస్తథా 11
ఋక్షా : వృషత సంఘాశ్చ
వానరాః కిన్నరాస్తథా
విహరంతి మహా బాహో !
రూపశ్రేష్ఠా మనోహరాః 12

నచాస్య సర్వశో రాజన్ !
దృష్ట పూర్వో మృగ. పురా
తేజసా క్షమయా దీప్త్యా
యథాయం మృగ సప్తమః : 13

రఘునాథా ! మన యీ ఆశ్రమ ప్రదేశములో వివిధ జాతుల మృగాలు తిరుగుతూన్నాయి మూక మూకలుగా కనుపండువుగా. చమరీ మృగాలూ, పొడలు దుప్పులూ, ఎలుగుగొడ్డు, వానరాలూ రూపానికీ, వన్నెకూ పేరెన్నికగా చెప్పదగ్గ వినిత్యమూచూస్తున్నాను. కానీ అందానికీ ఆకారానికీ, విలాసానికీ, వికాసానికీ యీ జింకతో సమానమైన మృగమును ఈ వినిష్ఠంవరకు చూడలేదు.

నానావర్ణ విచిత్రాంగః
రత్నబిందు సమాచిత :
ద్యోతయన్ వన మవ్యగ్రం
శోభతే శశి సన్నిభః : 14

ఆ జింక శరీరం చూశావా స్వామీ ! రంగులన్నీ సృష్టిలో ఉన్నవి కలగలుపుగా వలు విధములైన రత్నాలను పైన చుక్కచుక్కలుగా పక్కగా అంటించి బ్రహ్మ దీనిని సృష్టించాడని అనిపిస్తూంది. తన శరీరం కాంతితో తాను శోభించడం కాదు యీ వన ప్రదేశమునంతనూ శోభింపచేస్తూంది శారదా చంద్రుడు లాగా...

(సశేషం.)

## లేఖలు

### ఆఫ్ఘనిస్తాన్ వ్యవహారం

ఆర్యా, నూతన సంవత్సర, దశాబ్దాలకు నా శుభాకాంక్షలు. 41.1980వ తేదీ ఆంధ్రపత్రికలో 'ఆఫ్ఘనిస్తాన్ సమస్యం' అనే శీర్షికలో వ్రాయబడిన సంపాదకీయంలో పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

సోవియట్ రష్యా అఫ్ఘనిస్తాన్‌ను కబళిస్తే, 1962 లో చైనా భారత్‌పై జరిపిన దురాక్రమణను సమర్థించిన కమ్యూనిస్టుపార్టీ యొక్క నేటి చీకటి రష్యాను సమర్థించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. వారు భారత్‌ను పూర్తిగా కబళించేసినా హర్షిస్తారు జయచంద్రునివారసులుగా. అయితే విచారకరమైన విషయమేమిటంటే మాజీ భారతప్రధాని, శ్రీమతి ఇందిరాగాంధి కూడా ఉభయ కమ్యూనిస్టుపార్టీల కోవలో మరెవరో సామ్రాజ్యవాదులు ఏదో చేశారు గనుక సోవియట్ రష్యా వ్యవహరించిన తీరు సమర్థనీయమేనని చెప్పేచెప్పకుండా ప్రకటన చేయడం విచారకరం.

గొట్టిపాటి మురళిమోహన్, 29—6—1, రామచంద్రరావుపేట్, విజయవాడ—520002.

### దాళ్వాకి నీరు కావాలి

ఆర్యా, నాగార్జునసాగర్ కుడికాల్వ క్రింద 5 నుండి 11 బ్లాకులకు దాళ్వా వరిసంటకు నీరు యివ్వబడుతుందని రేడియోలోనూ, పత్రికలలోనూ ప్రకటించారు. అది చూచి రైతులు ఉత్సాహపడి ఇప్పటికే వేసిన మినుము, పెసర, వేరుశనగలు దున్నివేసి వరివేయడానికి సిద్ధమయ్యారు. విపరీతంగా ధరలుపెట్టి దూరప్రాంతాలకు వెళ్ళి వరివిత్తనాలు కొనుక్కుంటున్నారు

అయితే 26 12.79జారీచేసిన440 జీ వోలో 15 మార్చి 1980 వరకు మాత్రమే నీరు యివ్వబడుతుందని తెలియజేస్తే నిర్ధాంతపోతున్నారు. అంతే కాకఈ యిచ్చినసరుకూడా12.11.79న జారీచేసిన 402 జీ వోలో నిర్ణయించిన భూములకు మాత్రమే యివ్వబడుతుందని రైతులకు తెలియక ఎవరికి వాక్కి తమ ఆలోచనలో వున్నారు. తెలిస్తే నిరాశపడతారు

ఈ రైతాంగానికినిరాశ కలిగించకుండుటకు ఏప్రిల్ 30వ తేదీ వరకు నీరు సప్లై చేయబడుతుందని, అన్ని పాలాల్లో వేసుకోవచ్చునని వెంటనే ప్రకటించడం అవసరం. శ్రీశైలం ప్రాజక్టు పనులను నాగార్జునసాగర్‌లో నీటివిత్తనం ప్రస్తుతంమిగిలిపోయినట్టుతెలుస్తున్నది కావున ఆ యిబ్బంది కూడా లేకుండా పోతున్నందున దయచేసి ప్రభుత్వం వెంటనే ఏప్రిల్ 30వరకు నీరు యివ్వబడుతుందని, 1 నుండి 11 భూములలోని అన్ని భూములకు నీరు అందింపబడగలదని ప్రకటించి ఈ భయోత్పాన్ని ధైర్యం కలిగించి అధికాపోలు పుద్ధికి సహాయపడ గోరెదను.

పానిపాల గోపాలకృష్ణమూర్తి, పత్రేపల్లి.

### ప్రభుత్వముదే పూర్తిబాధ్యత

ఆర్యా, గ్రామోద్యోగుల వంశపారంపర్యపు హక్కును సుమారు 18 సం.ల క్రితం నాడు ప్రభుత్వము రద్దు చేసినది అప్పటినుండి గ్రామోద్యోగులు ప్రభుత్వమునకు అనేక విజ్ఞప్తులు చేసినను ఫలితము లేకపోయినది.

3 సరి.రములుపైన గ్రామోద్యోగిగా సర్వీసు వుండి ఎస్. ఎస్. ఎల్. సి. చదువుకున్నవారు ఎల్. డి. సి. వుద్యోగములకు దరఖాస్తు చేసినను సమాధానము లేకపోవుట, డ్రైనేజీసిస్టు పనులలో 1 శాతము కమీషను యిస్తామని ప్రభుత్వము సేటివరకు యివ్వకపోవుట, పార్టుటైము వుద్యోగమో, ఫుల్‌టైము వుద్యోగమో ప్రభుత్వము తేల్చకపోవుట, అధికధరలు గల పేటింగులలో అత్యల్ప జీతములతో కుటుంబములు గడచుట కష్టముగా వుండుటచే వుద్యోగములపై నిరాశచెంది రికార్డులు అప్పగించు కార్యక్రమము మొదలుపెట్టినారు.

గ్రామోద్యోగులు చేయుచున్న చర్యలకు పై కారణములచే ప్రభుత్వమునదే పూర్తి బాధ్యత కనుక అనేక కష్ట నష్టములను యెంతో చాకచక్యములతో పరిష్కరించిన శ్రీ చెన్నారెడ్డి గ్రామోద్యోగులకు రు. 290ల జీతము, కుటుంబ సంక్షేమ పథకము, గ్రాట్యుటీ యిచ్చి ఆదరాభిమానములను పొందవలసినదిగా కోరుచున్నాను.

అనంతాత్ముల చిన ప్రభాకరరావు, కరణం, ఉనికిలి, తణుకు తాలూకా [ప.గో.].

### కిరోసిన్‌తో వంటగ్యాసు

ఆర్యా , అధునాతనముగ అభివృద్ధి చెందుచున్న ప్రస్తుత తరుణంలోవంటకు "గ్యాసు" ఎంతైనా అవసరము. ఆధునిక యుగములో పెట్రోలు ఎంత ముఖ్యమునా యున్నదో అటులనే వంటకు "గ్యాసు" అంత ముఖ్యము. కాని ఏలనో ప్రతి గ్యాసు కంపెనీలు తగినంత వంట గ్యాసు ఇవ్వలేకపోవుచున్నవి. ఈ పరిస్థితులలో కిరోసిన్ ఆయిల్ ఉపయోగించి గ్యాసు తయారు అగునట్లుగా స్టౌలు కనిపెట్టవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. ఒకలాంతరులోగాని, పట్టుంలోగాని కిరోసిన్ పోసి కొన్ని దినములు వాడకుండ ఉండినచో క్రమేపి వాయు రూపము పొంది ఖాళీయగుచున్నవి కదా. అనగా వాతావరణములోని ఏవో ప్రత్యేకమైన కారణములవలనే ఆవిరిరూపము చెందుచున్నది. అట్లు పొందుటకు ఏ కారణము కారణమగుచున్నదో అశక్తిని ఉపయోగించి కిరోసిన్‌ను వాయు రూపమునకు మార్చవచ్చుకదా. అయితే ఈ పద్ధతి అందరికీ అందుబాటులో కారుచవకగా ఉండవలయును. కనుక శాస్త్రజ్ఞులు ఎందుకు కనిపెట్టజాలకున్నారు ? ప్రయత్నించి ఫలితాన్ని విరమించినారా ? లేక ప్రయత్నమే చేయలేదా ? ఒక సిలండర్‌లో కిరోసిన్‌పోసి పంపుచేసి అందు నుండి వచ్చు కిరోసిన్ ఆయిలును వేరొక సిలండర్‌లో ఆవిరిగా మార్చి ఆ వాయు రూపమును గ్యాసుగా స్టౌలకు రబ్బరు గొట్టముద్వారా వచ్చు విధముగ అమర్చినచో శబ్దము, మసి ఉండదు కదా ? శాస్త్రజ్ఞులు ఇందు విషయమై ఇంకనూ పరిశీలించలేదా ? కొంతవరకు పెట్రోలు ఉపయోగించి ఈ పద్ధతిలో వచ్చుచున్నను పెట్రోలు దొరకుట దుర్లభము, ధర ఎక్కువ.కావున ఈ పరిస్థితులలో శాస్త్రజ్ఞులు కృషిచేసి ఇందుకు తగిన పద్ధతిని కనిపెట్టవలసినదిగా కోరుచున్నాను. ప్రభుత్వము వారు కూడ ఇందు విషయమై శ్రద్ధ వహించి కృషి సల్పవలసినదిగా మనని చేయుచున్నాను.

వి భాస్కరరావు బి. యస్. సి., ఆర్.యం. పి, నాగుపల్లి స్టోర్సు—గూడూరు [నెల్లూరు]

## మనసినిమాలు




### హీరో పిల్లిమొగ్గలు

రు [ఉలబాపామణివి ఎదిసరచన]

హీరో ఫైటింగ్ చేసేటప్పుడు పైనుండి క్రిందికి, క్రింది నుండి పైకి పిల్లిమొగ్గలు వేస్తాడు అని హీరో ఒక్కనికే సాధ్యమా? ఎం. వెంకటరెడ్డి, రాగిలోటుపాలెం.

## ఏవిటే విజయా, ఉబ్బుమంచి పిళ్ళలా ఇన్ను చేస్తున్నావ్. కాస్త ఉల్లిపాయల్లా జాగ్రత్తగా వాయు



## శ్రీమతి ఇందిరాగాంధీకి ప్రముఖుల అభినందనలు

కొలంబో, జనవరి 9 : శ్రీమతి ఇందిరా గాంధి,ఆమె పార్టీ అఖండ విజయం పట్ల శ్రీమతి బండారునాయకే నాయకత్వంలోని శ్రీలంక ఫ్రీడం పార్టీ హర్షంప్రకటించింది.

ఈ రోజు భారతదేశం,రేపు శ్రీలంక అనే నినాదాలు గం పోస్టర్లను కొలంబో నగర మంతటా అంటించారు.

1983లో జరగబోయే శ్రీలంక సాధారణ ఎన్నికల్లో శ్రీమతి బండారునాయకే తిరిగి ఘన విజయం సాధిస్తుందని ఆ పోస్టర్లలోని భావం.

శ్రీమతి గాంధి వీరోచిత విజయం దక్షిణాసియా ప్రాంతంలో రాజకీయ పరిస్థితిమార్పుకు సూచకమని పార్టీ పేర్కొన్నది.

వీరోచితమైన, సాహసోపేతమైన శ్రీమతి గాంధి నాయకత్వంపట్ల భారత ప్రజలు విశ్వాసముంచారని స్పష్టమైందని ఫ్రీడం పార్టీ పేర్కొన్నది.

### జయవర్ధనే

1977 లో తననాయకత్వంలోనియున్న యునైటెడ్ నేషనల్ పార్టీ విజయాల వలెనే శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికలలో అఖండ విజయం సాధించారని శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే పేర్కొన్నారు.

భారతదేశంతో శ్రీలంకకు తగాదాలు లేవని, ఉభయదేశాల మధ్య స్నేహం కొనసాగుతుందని ఆయన అన్నారు.

### భూటాన్ రాజు అభినందనలు

శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికలలో అపూర్వ విజయం సాధించినందుకు ఆమెను భూటాన్ రాజు జిగ్‌మెసింగే వాంగ్‌చుక్ అభినందించారు.

'మీ విజయ వార్త విని అపరిమితానందం పొందామని' ఆయన శ్రీమతి గాంధికి పంపిన టెలిగ్రాంలో పేర్కొన్నారు.

మీ తండ్రి నెహ్రూ కాలం నుండి భారత భూటాన్‌మధ్య పాటుకున్న స్నేహసహకారాలు మీ ప్రభుత్వ కాలంలో దృఢతరమైనాయి. భవిష్యత్తులో ఉభయ దేశాల మధ్య స్నేహ సహకారాలు మరింత పటిష్టం కాగలవు అని భూటాన్‌రాజు ఆశాభావం వెలిబుచ్చారు.

### షేక్ అబ్దుల్లా

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు [ఐ] ఘన విజయం సాధించినందుకు శ్రీమతి గాంధిని జమ్ము, కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా అభినందించారు.

## ఒకే పతాకం నీడలో కాంగ్రెసువాదులు: భక్తవత్సలం విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 9 : శ్రీమతి ఇందిరా గాంధి తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకున్నారని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెసు [ఐ] విజయం స్పష్టం చేసిందని, ప్రజల తీర్పుకు మనం బద్ధులం కావాలని ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎం. బి. భక్తవత్సలం పేర్కొన్నారు.

శ్రీమతిగాంధి నాయకత్వంలో కాంగ్రెసు వాదులంతా ఒకే పతాకం నీడకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు [యు] దారుణ వైఫల్యం వల్ల కాంగ్రెసు [ఐ] అఖండ విజయం సాధించిందన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి పేరు ప్రతిష్ఠల వల్లనే తమిళనాడులో డి. ఎం. కె. విజయం సాధించిందని, డి. ఎం. కె. వల్ల కాంగ్రెసు [ఐ] విజయం సాధించలేదని ఆయన అన్నారు.

### శృంగవరపుకోటలో విశ్వబ్రాహ్మణ మహాసభ

శృంగవరపుకోట, జనవరి 9 : శృంగవరపుకోట తాలూకా విశ్వ బ్రాహ్మణ మహాసభ డిశంబరు 30వ తేదీన శృంగవరపుకోటలో జరిగింది.

ఈ సభకు విశాఖ జిల్లా వర్ధకార సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ గిరిజాల ఎల్లయ్యాచారి అధ్యక్షత వహించారు.

శృంగవరపుకోట తాలూకాలో ఉన్న ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణ కుటుంబం వివరాలు సేకరించాలని, ప్రభుత్వ జి. ఒ. ల ప్రకారం సభ్యులకు అవసరమగు సహాయాన్ని ప్రభుత్వమునుండి పొందుటకు కావలసిన చర్యలు సంఘం లేపికోవాలని, విశాఖపట్నం పారిశ్రామికంగా ముందంజ వేస్తున్నందున విజయనగరం జిల్లాలో చాలా వెనుకబడియున్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు టెక్నికల్ ట్రేడ్స్‌లో తగిన ప్రాతిపదికపై కల్పిస్తూ— వెనుకబడిన తరగతిలో బి గ్రూపులో ఉన్న ఈ కులానికి చెందిన విద్యార్థులకు దామాషా ప్రాతిపదిక మీద కాక స్వతంత్రమైన వృత్తి నైపుణ్యం గల విద్యార్థులకు ప్రభుత్వసరంగా అదనపు సీట్లు కేటాయించాలని, అఖిల భారత ఖాదీ బోర్డు నుండి ఈ తాలూకాలోని కమ్మర, కంచర, కార్పెంటరీ పనివాళ్లకు ఏ విధమైన, రాయితీలుగాని, సబ్సిడీలు గాని, ఋణాలు గాని మంజూరు చేయలేనందున వీరు మరింతగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరికి ఖాదీ బోర్డు సహాయాన్ని అర్థించాలని స్వర్ణకారుల మీద గోల్డ్ కంట్రోలు చట్టంలోని క్రొత్తగా ప్రవేశపెట్టబడిన క్యారెట్ ముద్రణా నిబంధనలను తొలగించాలని, కేంద్ర సంఘం ద్వారా ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు.

ఈ సభలో శృంగవరపుకోటకు చెందిన ప్రముఖ విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధి శ్రీ విజపురపు బుచ్చిరాజును ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

మొదట సంఘ అధ్యక్షులు శ్రీ ధనిశేశ్వరరావు వెంకటరాజు స్వాగతం పలికారు. కార్యదర్శి డాక్టర్ కె. సత్యనారాయణ నివేదిక చదివారు.

శ్రీయుతులు అనుపోజు విశ్వనాథం, బంగారు రామారావు, రావిలి రాఘవాచారి, ఎన్ వె సి. భట్టాచార్య ప్రసంగించారు.

సంఘ సభ్యులు శ్రీ గొర్స కొండలరావు వందన సమర్పణ చేశారు.

### 'రాగమాలికలు' గ్రంథావిష్కరణ

అమలాపురం, జనవరి 9 : తూర్పు గోదావరిజిల్లా సాంస్కృతి సమాఖ్య వారి ఆధ్వర్యంలో స్థానిక ఉప గ్రంథాలయంలో శ్రీ వై. తిరుమూర్తి అధ్యక్షతన సభ జరిగింది.

ముఖ్య అతిథులుగా ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు ప్రొఫెసర్ శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి, జిల్లా గ్రంథాలయ సభ్యుడు శ్రీ అం. వి. ఎన్. సూర్యనారాయణరాజు విచ్చేశారు.

ఈ సందర్భంగా 'రాగ మాలికలు' కవితా సంకలనాన్ని శ్రీ యర్రమిల్లి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

ప్రొఫెసర్ కొర్లపాటి , అమలాపురంకళాశా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ జనరల్ వారి కార్యాలయం

## ఆర్కివ్స్ అండ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్

ఏ. పి. హైదరాబాదు

ఆర్.పి.నెం. ఇ 1/9287/79. తేది 2—1—1980.

## నోటిఫికేషన్

100 యేండ్లకు పైబడిన చారిత్రాత్మక మరియు సాంస్కృతిక విలువగల పురావస్తువులు, స్థలములు, అవశేషాలను భద్రపర్చుటకొరకై రిజిస్టరైన సంస్థలకు ఆర్థిక సహాయము చేయుటకు భారతప్రభుత్వమువారి ఒక పథకం అమలు చేయబడినది.

ఈ కేంద్ర యివ్వబడిన నిర్ణీత ఫారములో దరఖాస్తులను భారత ప్రభుత్వము యొక్క పరిశీలన నిమిత్తం పంపుటకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆర్కివ్స్, ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, గన్‌పౌండ్రి, హైదరాబాద్— 500001 వారికి తేది. 12—1—1980 వారిని లేదా అంతకుముందుగా చేరునట్లు కోరబడుచున్నది

### దరఖాస్తు చేయుటకు అర్హతలు :

1. పురావస్తువుల ఆస్తికి సంబంధించిన యాజమాన్యం విషయంలో ఏవిధమైనటికు ఆ దరఖాస్తు చేసిన సంస్థకు వుండరాదు. సంస్థ రిజిస్టరైనప్పటికిగాని, లేదా పబ్లిక్ ట్రస్ట్ గాని దానియొక్క హేతాయొక్క నిదర్శనమును దాఖలుపర్చవలెను.
2. దరఖాస్తు చేసిన సంస్థ మెమొరాండం అఫ్ అసోసియేషన్ యొక్క పద్ధతిలో సంరక్షించుకొనుటకు గట్టి హక్కులు, నిబంధనలుగలిగి, ఆర్థికంగా మంచి స్థితిగల వుండవలెను.
3. దరఖాస్తు చేసినవంస్థ పురావస్తువులను భద్రపర్చుటకైన యీ పథకమును చేపట్టు స్థితిగల గల్గివుండవలెను. ఈ విషయంలో తనవద్ద సౌకర్యాలు మరియు అవసరమైన సిబ్బంది వుండాలి
4. దరఖాస్తు చేసిన సంస్థ యే ఒక్కవ్యక్తి లేదా వ్యక్తుల లాభమునకు నిర్వహింపబడరాదు.

### అనుమతికి నిబంధనలు

1. అనుమతి నిమిత్తం పంపు దరఖాస్తులు నిర్ణీత ఫారములోనే వుండవలెను.
2. ఈ పథకం క్రింద ఏడేన ఒక పురావస్తువు ఒకసారి మాత్రమే మంజూరు నిమిత్తం పరిశీలింపబడును.
3. మంజూరు యివ్వబడుటకు పురావస్తువులు ఎన్నికచేయుటకు మరియు మంజూరు చేయవలసిన పరిమితిని నిర్ణయించుటకై డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మరియు డిపార్టుమెంట్ ఆఫ్ మ్యూజియమ్స్‌వారుచేతిని ఒక్కొక్కశాఖ నుండి ప్రతినిధులుగల సమంచే అందుకొనబడిన దరఖాస్తులను పరిశీలింపబడును.
4. రాష్ట్ర ప్రభుత్వముయొక్క సిఫార్సులను పరిశీలించిన పిదప ఇందుకు సంబంధించిన సంస్థలకు డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్‌వారిచే సహాయం మంజూరు చేయబడును. ఈ మంజూరు ఒక్కొక్క సందర్భంలో అనుమతించిన అంచనాలకు లేదా ఏబదివేల రూపాయల పరిమితికి ఏది తక్కువైతే అదిగనూ యివ్వబడును.
5. ఏ ప్రాజెక్టుకైతే మంజూరు విడుదల చేయబడిందో, డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్‌చే మంజూరు జారీచేయబడిన తేదీ లగాయతు 6 నెలలు మించకుండా పూర్తి చేయవలెను.
6. ఈ యివ్వబడిన మంజూరు మేరకు ఈ సహాయాన్ని ఏ కార్యానికైతే యివ్వబడిందో ఆ కార్యాన్ని దేవస్థానంచబడుచుండని, రాష్ట్ర ప్రభుత్వము ద్వారా ఒక పర్టిఫికేటును మరియు మంజూరును సంబంధించి ఆడిట్ స్టేట్‌మెంట్‌ను దాఖలుపర్చవలెను.వనిపూర్తి చేయబడిన 3 నెలలోగా యీ డాక్యుమెంట్లను డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్‌కు దాఖలు పర్చవలెను.
7. మంజూరుచేయబడిన మొత్తంలో ఖర్చు చేయకమిగిలిన సొమ్మును అనుమతి మంజూరు వారిచే డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్‌వారో తిరిగి చెల్లించవలెను.
8. అనుమతింపబడిన వ్యక్తి పురావస్తువులు పాడుచేయడంగాని, చెరిపి వేయడంగాని, లేదా మార్పుచేయడంగాని లేదా ఏ భాగాన్నయినా మరొక భాగాన్ని మార్చరాదు.
9. పురావస్తువులను భద్రపర్చుదానికై అవసరమైన ప్రదేశంలో మరియు అవశేషంగల స్థలంలో మరియైన కొత్తది నిర్మించరాదు.
10. పురావస్తువులకు పహారాం పొందిన వ్యక్తి తన స్వంతానికి ఉపయోగించుకొనరాదు.
11. పహారాం పొందినవ్యక్తి పురావస్తువులను తిలకించడానికి వచ్చు ప్రజలనుండి ఏవిధమైన రుసుము వసూలు చేయరాదు.
12. మంజూరుచేయబడిన సహాయానికివెచ్చించిన పనిని తనిఖీచేయుటకు డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, లేదా రాష్ట్రప్రభుత్వమువారిచే నియమింపబడిన ఏ వ్యక్తిని కూడా అటంకిపర్చరాదు.
13. మంజూరు చేయబడిన సహాయానికి సంబంధించిన పని పూర్తియైన తరువాత పని పూర్తియైనట్లు ఒక స్పష్టంగా తెల్పుటకు మంజూరుపొందినవారు వివిధ భంగిమలలో 3 ఫోటోగ్రఫీలు, డిపార్టుమెంట్ ఆఫ్ కల్చర్‌వారో సంపవలెను.
14. మంజూరు పొందినవ్యక్తి ప్రాముఖ్యమైన నిర్మాణాలను మరమత్తులు చేయుటయందువలె భవనసామగ్రి వగైరా యొక్క భద్రత గురించి కూడా అవసరమైన జాగ్రత్తలు తీసికొనవలెను.
15. ఈ పథకంను పురావస్తువులను ఎన్నిక చేయుటకు మరియు మంజూర చేయుటకు, ఎంత సహాయం అందజేయవలెనన్న నిర్ణయాన్ని తీసికొనుటకు అభరు నిర్ణయం తీసికొనుటకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్‌వారు కలిగియున్నారు.

### మంజూరునకు దరఖాస్తు ఫారం

ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లేదా స్టేట్ డిపార్టుమెంట్ ఆఫ్ ఆర్కియాలజీ వారిచే సంరక్షింపబడని చరిత్రాత్మక, మరియు సాంస్కృతిక విలువగల పురావస్తువులు, స్థలములు మరియు అవశేషాల భద్రతకు సంస్థల్ బాధ్యతకు ఆర్థిక సహాయ పథకం.

1. దరఖాస్తుచేయు సంస్థ పేరు
2. పూర్తి తపాలాచిరునామా (జిల్లా, రాష్ట్రం— మరియు పిన్ కూడా తెలుపవలెను)
3. దరఖాస్తుదారుని హోదా
   i. రిజిస్టరైనదా? అయితే ఎప్పటినుండి?
   ii. ఇది రాష్ట్రప్రభుత్వముచేదా సెమి—గవర్నమెంటుచే నిర్వహింపబడుచున్నదా అయితే, వివరాలు తెలుపండి
4. నిర్మాణం మరియు ప్రస్తుతపు సభ్యత్వము (ఒకవేళ ముద్రిత డాక్యుమెంట్లు వున్నచో, వాటిని జతపరచవచ్చును).
5. ఆర్థిక స్వరూపం (గత మూడు సం॥లకు సంబంధించి ఆడిట్ చేయబడి వున్న అకౌంట్స్ మరియు యాన్యువల్ రిపోర్టులు, మరియు ప్రస్తుత సం॥ వు బడ్జెట్ ఎస్టిమేట్లు జతపరచవలెను)
6. దరఖాస్తుదారుని సంస్థకు మొత్తం పనికి రాష్ట్ర ప్రభుత్వమునకు లభించిన ఆర్థిక మరియు ఇతర సహాయము విడివిడిగాను, మరియు ప్రస్తుతం దరఖాస్తుచేస్తున్న ప్రాజెక్టుకు లభించిన సహాయం
7. గ్రాంటు పొందటానికిగల కారణాలు మరియు గ్రాంటు మొత్తం. ఒక్కొక్కటి విడిగా మైన బిటంకు ఈ క్రిందివాటిని తెలుపుతూ విడిగా వేటు జతపరచవలెను.
   i. ప్రాజెక్టుయొక్క నిర్దారణ మరియు సంక్షిప్త వివరాలు.
   ii. ప్రాచీన పురావస్తువు యొక్క సర్వోన్నత విషయాలు.
   iii. ఇతరవిధంగా ఆశించుచున్న ఆదాయం
   iv. ఈ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వమునుండి పొందగోరు గ్రాంటు యొక్క మొత్తం
8. ప్రాచీన పురావస్తువుకు సంబంధించిన దానికి తగు యజమానిగా తెలుపు నిదర్శనము, మరియు ఈ పురావస్తువున్న ప్రదేశము.
9. పై తెల్పినవాటితో లేని దీనికి సంబంధించిన ఇతర సమాచారం. (ఒకవేళ చోటుసరిపోనిచో, విడిగా ఒక కాగితంను జతపరచవచ్చును.)

దరఖాస్తుదారుని సంతకం
పెద్ద అక్షరములలో పేరు
తేదీ దరఖాస్తుదారుని కార్యాలయము
స్థలం దరఖాస్తుదారుని వర్గము

డైరెక్టర్ జనరల్
ఆర్కివ్స్ అండ్ ఆర్కియాలజీ.

IPR No. 33/C2 Advt 80

# ఎం.జి.ఆర్.వైపే ప్రజల మొగ్గు!

న్యూఢిల్లీ, జనవరి 9 : ఈ సారి లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో తమిళనాడులో శ్రీ ఎం. జి. రామచంద్రన్ పార్టీ ఎ.ఐ. డి. ఎం. కె. తుడిచి పెట్టుకుపోయినప్పటికి అయిన ప్రత్యర్థి అయిన శ్రీ కరుణానిధి నాయకత్వాన గల డి. ఎం. కె. కన్న అయినకే ప్రజాదరణ హెచ్చుగా ఉన్నది!

తమిళనాడులో ఎం. జి. ఆర్. తరంగం సన్నగిల్లిపోయిందా లేదా అని తెలుసుకునేందుకు. ఐ.డి.ఎం. కంప్యూటర్‌ను పి.టి.ఐ. అడగ్గా, ఆశ్చర్య కరమయిన ఈ జవాబు వచ్చింది.

కంప్యూటర్‌ను ఈ ప్రశ్న అడిగే సమయానికి ముప్పయి ఒక్క స్థానాల ఫలితాలు తెలిశాయి. స్థానాలలో గెలుపొందడం కేవలం ప్రజాదరణ మీద ఆధారపడి వుండదని వోట్లు పంపిణీ పై ఆధారపడి వుంటుందని కంప్యూటర్ చెల్లడించింది.

ఈ ముప్పయి ఒక్క స్థానాల్లో అణ్ణా డి. ఎం. కె. కు 27.37 శాతం వోట్లు రాగా, ఒక్క స్థానం వచ్చింది. డి. ఎం. కె. కు 23.84 శాతం వోట్లు మాత్రమే రాగా పదమూడు స్థానాలు వచ్చాయి.

ఎం. జి. ఆర్. పార్టీకి సలభయిలక్షల ఇరవయి నాలుగువేలఅరువందల ఎనభయి రెండు మంది వోటు చెయ్యగా డి. ఎమ్.కె ముప్పయి అయిదులక్షల అయిదువేల ఏడువందల అవరయినాలుగు వోట్లు వచ్చాయి.

### ఎమ్.జి.ఆర్.రాజీనామాకై కరుణానిది విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 8 : లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం జి రామచంద్రన్ ప్రజాస్వామ్యయుతంగా గౌరవర్యులుకొనగలరని ఆశిస్తున్నానని డి. ఎం. కె అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి నిన్నటిరోజున ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రామచంద్రన్ రాజీనామా చేయాలని కోరడానికి నేను సిద్ధంగా లేక పోయినప్పటికీ, అరు మాసాల క్రితం తంజావూరు ఉపఎన్నికలో డి. ఎం. కె వోడిపోయినప్పుడు నేను ప్రతిపక్షనాయకుడుగా ఉండేహక్కు లేదంటూ శ్రీ రామచంద్రన్ చేసిన ప్రకటనను ఇప్పుడు గుర్తు చేస్తున్నాను అని కరుణానిధి అన్నారు.

కర్నాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేసినందుకు శ్రీ దేవరాజఅర్సును కరుణానిధి అభినందించారు.

తమిళనాడులో మొత్తం 39 లోక్‌సభ స్థానాలలోను కాంగ్రెసు[ఐ] డి. ఎం. కె., ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌లకు 37 స్థానాలు లభించాయి.

అన్నా డి. ఎం. కె.కు రెండు స్థానాలు లభించాయి. రాగా దాని మిత్రపక్షాలైన జనతా, ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఒక్క సీటు కూడా రాలేదు. కాంగ్రెసు[ఐ] 20 స్థానాలలో పోటీ చేసి 20 స్థానాలను గెలుచుకున్నది

డి. ఎం కె. పోటీ చేసిన మొత్తం 11 స్థానాలను గెలుచుకున్నది. లీగ్ పోటీ చేసిన ఒకే ఒక స్థానం దక్కించుకున్నది.

# ఆఫ్ఘనిస్తాన్‌పై భద్రతా మండలి తీర్మానం: రష్యా వీటో

న్యూయార్క్, జనవరి 9 : అఫ్ఘనిస్తాన్ నుంచి సోవియెట్ దళాలను వెంటనే ఉపసంహరించాలని భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని రష్యా వీటో చేసింది.

అందువల్ల ఈ సమస్య ఇప్పుడు సమితి సర్వసభ్యతినిధి సభ ముందుకు వెడుతుంది. సమితి కూడా భద్రతా మండలి మాదిరిగానే తీర్మానించ గలదని దవుత్య పరిశీలకులు భావిస్తున్నారు.

అరు నిబంధ దేశాలు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని రష్యాతోపాటు తూరు జర్మనీ కూడా వ్యతిరేకించింది.

భద్రతా మండలిలో జరిగిన చర్చలో రష్యా తప్పు మిగతాదేశాలన్నీసాల్గొన్నవి.అఫ్ఘనిస్తాన్‌లో 85 వేల వరకు సోవియెట్ సేన ఉన్నట్లు తెలిసింది.

# క్రీడారంగం

## కోపెన్‌హాగన్‌బ్యాడ్‌మింటన్: ప్రకాష్ ఫైనల్స్‌కు చేరిక

కోపెన్‌హాగన్, జనవరి 9 : ఇక్కడ జరుగుతున్న కోపెన్‌హాగన్ బ్యాడ్‌మింటన్‌కప్ పోటీలో భారత్‌కు చెందిన ప్రకాష్ పడుకోన్ ఫైనల్సుకు చేరారు. సెమీఫైనల్సు పోటీలో ప్రకాష్ డెన్మార్కుకు చెందిన ఫ్లెమింగ్ డెల్స్‌ను 15—9, 15—1 స్కోరులతో వోడించారు

ఫైనల్స్ పోటీ ప్రకాష్ పడుకోనే, డెన్మార్కుకుచెందిన మార్టెన్ ఫ్రాన్స్‌ల మధ్యజరుగుతుంది.

### క్రికెట్: ఇంగండ్‌పై ఆస్ట్రేలియా గెలుపు

సిడ్నీ, జనవరి 9 : ఆస్ట్రేలియా ఇంగ్లండుల మధ్య ఇక్కడ జరిగిన రెండవ క్రికెట్ టెస్టులో ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండును ఆరు వికెట్లు 19 పరుగుల తేడాతో వోడించి 2—0 స్కోరులతో సీరీస్ కైవసం చేసుకున్నది.

స్కోరు వివరాలు . ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్—123,రెండవ ఇన్నింగ్సు— 237

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు—145, 2వ ఇన్నింగ్సు [4 వికెట్లకు]—219.

### అంతర విశ్వవిద్యాలయ క్రికెట్

హైదరాబాదు, జనవరి 9 : ఉస్మానియా, బెంగుళూరు జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ ఫైనల్సు పోటీల ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు మొదటి ఇన్నింగ్సులో 329 పరుగులు చేసింది.

రవిపేన్ 112 పరుగులు చేశారు.

విన్న ఆట ముగిసే వేళకు బెంగుళూరు జట్టు వికెట్టు నష్టపోకుండా 17 పరుగులు చేసింది.

### నిర్జిజ్ మోహన్ గెలుపు

న్యూఢిల్లీ, జనవరి 9 ఒరిస్సాలోని పూరి నియోజక వర్గం నుండి కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ బిజుమోహన్ మహంతి గెలుపొందారు.

# మణిపూర్ మాజీమంత్రి ఇంటి వద్ద కాల్పులో ఇద్దరిదుర్మరణం

ఇంఫాల్, జనవరి 9 . లిలాంగ్‌లో గతరాత్రి మణిపూర్ మాజీ ఆర్థిక మంత్రి నివాసం వద్ద జరిగిన కాల్పుల్లో ఇరువురు వ్యక్తులు మరణించారు. వీరిలో ఒక సెక్యూరిటీగార్డు ఉన్నాడు

సెక్యూరిటీగార్డు కాల్పుల్లో అక్కడికక్కడే మరణించాడు. మరో పౌరునికి తీవ్రంగా దెబ్బలు తగిలి చనిపోయాడు

కాల్పులు జరుగుతున్న సమయంలో మాజీ మంత్రి శ్రీ అలుముద్దీన్ నివాసంలోనేఉన్నారు. ఆయన కెటువంటి ప్రమాదం జరుగలేదు.

పాయుధులైన అజ్ఞాత దుండగులు కొందరు శ్రీ అలుముద్దీన్ ఇంటి పెరట్లోకి రాత్రి 11 గంటల ప్రాంతంలో ప్రవేశించారని, సెక్యూరిటీగార్డు వారి నెదుర్కొనగా దుండగులు జరిపిన కాల్పుల్లో చనిపోయాడని పోలీసులు తెలియ జేశారు.

ఈ సంఘటనలో మరో 5 గురు పౌరులు కూడా గాయపడ్డారు. అందులో ఒక వ్యక్తి చనిపోయాడు.

రాజకీయ నాయకులను హతమార్చాలని గత నెల రోజులగా 4 సార్లు ప్రయత్నాలు జరిగాయి.

జనవరి 1న జరిగిన ఒక సంఘటనలో ప్రముఖ సి. పి. ఐ. నాయకుడు శ్రీ టి బీరా సింగ్ దారుణంగా కాల్చి చంపబడ్డారు.

ఇటువంటిఅరాచకసంఘటనలు జరక్కుండా చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గటి భద్రతా ఏర్పాట్లు చేసింది.

# "మరో ఉక్కు మహిళ" శ్రీమతి గాంధికి బిటిష్ పతి ల కితాబు

లండన్, జనవరి 9 : రష్యా పట్ల దృఢమైన వైఖరి అవలంబించాల్సిందిగా పశ్చిమ దేశాలకు తరచూ సూచించిన బ్రిటన్ ప్రధానమంత్రి శ్రీ మార్గరెట్‌థాచర్‌ను రష్యనులు "ఉక్కుమహిళ"గా అభివర్ణించారు.

ఇప్పుడు బ్రిటిష్ ప్రచార సాధనాలు శ్రీమతి ఇందిరాగాంధికి "మరో ఉక్కు మహిళ" అనే బిరుదాన్ని ప్రసాదించాయి

శ్రీమతి ఇందిరాగాంధిని దయాదాక్షిణ్యాల లేని నియంతగానూ, శ్రీ సంజయ్ గాంధి అమెఠీలో గెలుపొందడాన్ని వంశపారంపర్య అధికారం తిరిగి తలయెత్తే సూచనగానూ బ్రిటిష్ ప్రసార సంస్థ [బి. సి.] నిన్న రాత్రి టెలివిజన్ ద్వారా ప్రసారం చేయడానికి ప్రయత్నించింది.

అయితే శ్రీమతి గాంధి అభిమానులు బ్రిటన్‌లో లేకపోలేదు.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీమతి థాచర్‌లలో ఇతరులు మెచ్చుకోగల లక్షణాలేవైనా ఉంటే అవి వారి కార్యదీక్షత, లక్ష్య సాధన అని కన్సర్వేటివ్ పార్టీ ఎం. పి. శ్రీ ఎల్డన్ గ్రిఫిత్ పేర్కొన్నారు. భారతదేశాన్ని సమర్థవంతంగా పరిపాలించేవారెవరైనా ఉన్నారని అనుకున్నట్లయితే ఆ అర్హత శ్రీమతి గాంధికే దక్కుతుందని, ఆయన డైలీ ఎక్స్‌ప్రెస్‌లో పేర్కొన్నారు.

# శ్రీమతిగాంధీ పాలనలో ప్రజలకు శాంతిసౌభాగ్యాలు

## ఆరోగ్యమంత్రి ఆకాంక్ష

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 9 : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ ఎ. నుదన్ మోహన్ శ్రీమతి ఇందిరాగాంధి ఉజ్వల నాయకత్వం క్రింద దేశంలో సుస్థిరమైన శాంతి, ప్రజలకు సౌభాగ్య సంపదలు సమాజంలో అన్ని వర్గాలవారికి న్యాయం జరుగగలదనే ఆకాంక్షను వెల్లడించారు.

శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె పార్టీయొక్క అఖండ విజయం ప్రజాస్వామ్య విజయంగా ఆయన పేర్కొన్నారు.

ప్రజలే తమ ప్రభువులని, పెచ్చు జనానికి విద్యాగంధం లేకపోయినా చక్కని సంస్కారం, ఇంగిత జ్ఞానం ఉన్నందువల్ల వారు ఏ సమయంలో ఎలాంటి తీర్పు ఇవ్వాలో అటువంటి తీర్పు ఇచ్చారని జోర్లర్పించారు

ప్రభుత్వాలు చేస్తున్న మంచి చెడుల గూర్చి న్యాయనిర్ణయం చేయవలసింది ప్రజలేనని, ప్రస్తుతం ప్రజలు సక్రమమైన తీర్పు యిచ్చి దేశాన్ని సరైన మార్గంలో పెట్టినందుకు తమ కృతజ్ఞతాపూర్వక ధన వాదాలు తెలిపారు.


## గుజరాత్ సేవింగ్స్

బొంబాయి

(నంబరు 79 డ్రా ఫలితములు)

1. కృష్ణ గ్రూప్ [1]వ డ్రా : నెం 24537 రు. 1,000 : 06249 రు. 500
2. వెంకటేశ్వర గ్రూప్ 38వ డ్రా : 17910 రు.1000: 20952 రు. 500
3. బాలాజీ గ్రూప్ 32వ డ్రా : బంపర్ బహుమతి రు. 25,000. 27491, 29858 రు 1000, 11262 రు. 1000. 1500 బోనస్ బహుమతుల విలువ ఒక్కొక్కటి రు 10. [చివరి సంఖ్యలు] 05, 43, 37, 70, 12.
4. తిరుమల గ్రూప్ 30వ డ్రా : 13547 రు.1000 : 27477 రు. 1000
5. తిరుపతి గ్రూప్ 23వ డ్రా : 05443 రు. 25,000. 28664 రు. 1500, 18712 రు. 1000— 30 అదనపు బహుమతులు ఒక్కొక్కటి రు. 100 [చివరి మూడు సంఖ్యలు] 516.
6. పద్మావతి గ్రూప్ 17వ డ్రా : 06365 రు. 50,000. 21222 రు. 1,000. 1800 అదనపు బహుమతులు ఒక్కొక్కటి రు.10 [చివరి రెండు సంఖ్యలు] 92, 27, 83.
7. శ్రీదేవి గ్రూప్ 13వ డ్రా : 08240 రు 5,000—08814 రు 1000 20 బహుమతులు ఒక్కొక్కటి రు 250 [చివరిమూడు సంఖ్యలు] 683. 40 బహుమతులు ఒక్కొక్కటి రు 20 [చివరి మూడు సంఖ్యాలు] 246, 851 600బహుమతులు ఒక్కొక్కటి రు10[చివరిరెండుసంఖ్యలు] 78, 08, 81 [12వ డ్రాలో 100 బహుమతులు తీయనందున, ఇప్పుడు తీయబడినవి]
8. భూదేవి గ్రూప్ 8వ డ్రా : 23735 రు. 5,000. 27433 రు. 1,000. 30 బహుమతులు ఒక్కొక్కటి రు. 500. [చివరి మూడు సంఖ్యలు] 091. 60 బహుమతులు ఒక్కొక్కటి రు. 20. [చివరి మూడు సంఖ్యలు] 089, 497. 600 బహుమతులు ఒక్కొక్కటి రు. 10 [చివరి రెండు సంఖ్యలు] 18, 51.

మీ వాయిదాలను క్రమముగా చెల్లించండి

మా మహాదేవి గ్రూప్‌లో నేడే చేరండి.

మరియు బహుమతులలో అక్షర రూపాయలను గెలుచుకోండి.





## ఆగండి!

మీరు ఈనెల మీచందాను చెల్లించారా? ప్రతినెల 15వ తేదీలోపల చెల్లించండి. లేదా నెలలో ఒకరోజుముందుచెల్లించండి.

పద్మావతి- తిరుపతి తిరుమల-బాలాజి మహాదేవి-శ్రీదేవి భూదేవి

గ్రూపుల వెలవరి వాయిదాలు మీరు బకాయి వున్నట్లయితే

లేటుఫీజుతో లేకుండగ చెల్లించి డ్రాం టెక్నిక్‌ను పొందండి. బ్యాంకు గ్యారంటీలు. అడ్వాన్స్ లోన్ మీ సభ్యత్వ ఎక్కౌంట్ రెగ్యులైజేషన్ తర్వాత పూర్తి రిఫండు.

మీ బకాయిలను చెల్లించి మీ చందా[వాయిదాలు] మొత్తం మీకు దగ్గరలో ఉన్న మా ఏ బ్రాంచ్‌లోనైనా లేదా మీకు దగ్గరగా ఉన్న ఆంధ్ర బ్యాంకు ఏ బ్రాంచ్‌లోనైనా క్రమబద్ధం చేయవచ్చును. పై గ్రూపుకు చెల్లించవలసిన చందా మొత్తం ఎం.ఒ. ద్వారాగాని ఐ.పి.ఒ. ద్వారాగాని, ఏ బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారాగానిలేదా నగదుగాగాని మాఏ బ్రాంచ్‌లోనైనా చెల్లించవచ్చును.

మేము 1979 నవంబరు వరకు కృష్ణా గ్రూప్ 40 డ్రాలు, వెంకటేశ్వర గ్రూపు 37 డ్రాలు, బాలాజీ గ్రూపు 31 డ్రాలు, తిరుమల 29 డ్రాలు, తిరుపతి 24 డ్రాలు, పద్మావతి 16 డ్రాలు, శ్రీదేవి 12 డ్రాలు, భూదేవి 7 డ్రాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని తెలుపుటకు ఆనందిస్తున్నాం

నిధులు తమ వాయిదాలు అన్ని చెల్లించి, బ్యాంకు గ్యారంటీ వార్జీల క్రింద 10లు చెల్లించిన అలాంటి సభ్యులకు అన్నిగ్రూపుల్లో మేము వారను చెయువలసిన మొత్తానికి బ్యాంకు గ్యారంటీలు ఇస్తాము లేక మీరు చెల్లించిన చందా మొత్తంలో వారను చేయదగిన మొత్తం నుండి70 శాతంఅడ్వాన్సు రుణంగా నిబంధనల ప్రకారం సంవత్సరానికి 16శాతం వడ్డీ మీద ఇస్తాము.

గుజరాత్ సేవింగ్స్ వారిచే వారి సభ్యులు ఏజెంట్లకొరకు జారీచేయబడినది.

గుజరాత్ సేవింగ్స్

కల్బాదేవి రోడ్, బొంబాయి- 400 002.

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు





నిర్యాణము

మా తాతగారైన పట్నాల సూరమ్మగారు

ది. 6-1-80 ఆదివారం మధ్యాహ్నం గం. 12-30 ని.లకు ఈశ్వర సాన్నిధ్యము చెందినారు. ది. 15-1-80 దశాహం. ది. 16—1—80, 11 వ రోజున భోక్తారాధన,సమారాధన మా గృహమందు జరుగును గాన తెలియజేయడమైనది.

ఇట్లు,
పట్నాల వీరాచారి,
ప్రొ॥ వనోరమా ప్రొసెసెస్.

నటుమటు, తేది 8-1-80.


## మద్రాస్ మార్కెట్

| మద్రాసు, జనవరి 9 | |
|---|---|
| వేరుసెనగపప్పు | 330 |
| వేరుసెనగనూనె రెఫి స్పిం. | 875 |
| అమ్మకం పప్పులో సహా వేరుసెనగ నూనె చిల్లర ధర కిలో | 9—50 |
| పప్పులి 16.5 కి డబ్బా | |
| అమ్మకం పప్పుతోసహా | 205—209 |
| రిఫైండ్ వేరుసెనగనూనె | 173—182 |
| పామాలిన్ | 860 |
| ఆముదం స్పిం. మద్రాసు | 660 |
| గోడవున్ నల్లడ | 115 |
| కొబ్బరినూనె బ్లా | 259 |
| చిల్లర ధర | 17 |
| నువ్వులనూనె | 1000 |
| ఆగ్మార్క్ | 193 |
| చిల్లర ధర 20కి. బస్తా | 12—50 |
| వేరుసెనగనూనె | 103 |
| సంచదార ఇ—30 | 455 |
| బాగ్ స్పిన్ | 3700 |
| లోకల్ స్పిన్ | 3600 |
| రిఫైన్ | 37—50 |
| బంగారం | 1510 |
| 22 క్యారెట్ బంగారం | 139—75 |
| మద్రాసు కోడి గ్రుడ్లు డజను | 5—40 |

## బొంబాయి మార్కెట్టు

| | |
|---|---|
| బంగారం | 1400—00 |
| పండి | 3400—00 |

## కలకత్తా మార్కెట్టు

| | |
|---|---|
| పండి | 3500—00 |


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada. Phones: 75667 & 75226.





మా "రూపసంగమ"లో షాపింగ్ చేసి, యెంతో తృప్తిని, ఆనందాన్ని పొంది, మమ్మల్ని అన్నివిధాలా ప్రోత్సహించిన పేలాది ప్రజలకు యివే మా కృతజ్ఞతలు! మిగిలిన ఈ కొద్దిరోజులు మీ సేవా భాగ్యం మాకు లభించాలని కోరుకుంటున్నాం! నేడే దయచేయండి!

అన్నిరకాల వస్త్రాలపై 40% వరకు ప్రత్యేక తగ్గింపే మా ప్రత్యేకత!

SUVARNA Bachi

రూపసంగమ్

ఈ అవకాశం యిరవై 6 రోజులు మాత్రమే!

ఫిలిం-ఛాంబర్ పాట, గాంధీనగర్ విజయవాడ-3

ఉదయం వేళలలో దయచేయండి! సాయంకాలం రద్దీ ఎక్కువ! రాత్రిం 8 తర్వాత టికెట్లు అమ్ముకుంటుంది!



ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి



98 వ రోజు

చూడండి! ప్రేమకోసం తపనల్ని వెదిరించిన ప్రేమైక జీవుల శృంగార కేళి!

సుబేక మూవీస్

మండే గుండెలు

నిర్మాత: ఉదాసరి నాయుడు దర్శకత్వం: కె. విజయన్ సంగీతం: చక్రవర్తి



గ్యారంటీ వస్త్రములకు

లక్ష్మీ జనరల్ స్టోర్సు విజయవాడ-2

లక్ష్మీ సిల్క్ హౌస్

లక్ష్మీ డిపార్ట్‌మెంట్ స్టోర్సు

HEM ARTS



BSS

భాగ్యనిధి సేవింగ్ సిండికేట్

మా చెర్ల

మా 6 వ సాధారణ డ్రా 26—1—80 తేదీ మా గ్రామంలో జరుగును. దీపావళి బోనస్ రు. 1000/- వీడెంట్లు, సభ్యులు వాయిదాలు పంపి ప్రార్థన. నూతనంగా చేరువారు రు. 25/-తో మొదటి నెల సభ్యత్వము పంపి ప్రార్థన.

ఇట్లు, భాగ్యనిధి సేవింగ్ సిండికేట్, మాచర.

మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు

శుభవార్త!

15-1-1980 వరకు 15% రిబేటు ఇస్తున్నాం.

వివాహాది శుభ కార్యములకు వలయు అసలైన పెంచి జరీతో తయారైన కంచి పట్టుచీరలు, లంగాలు కంచి ధరలకే మా బ్రాంచీలో లభించును. నాణ్యమైన టేలం పంచెలు, కండువాలు, రెక్కల చాపులు సేలం ధరలకే లభించును

కంచి కామాక్షమ్మ పట్టు చేనేత

కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నెం. జి. 1612

మసీదు వీధి, అరండల్ పేట, విజయవాడ-520 002.

బ్రాంచీలు: 1. 2వ అగ్రహారం, సేలం-1
2. 34/4, శ్రీహరిరామ్ కాంప్లెక్స్. కెంచగొడ రోడ్డు, బెంగుళూరు 9.
3. 168 ఏ గాంధీరోడ్డు, కాంచీపురం-631 501.

ఉపాధ్యక్షులు: A. K. ఆళ్వార్ కార్యదర్శి: వి. రత్నస్వామి








రేపు రాత్రి గం. 9—45 నిలకు విజయవాడ, హైదరాబాద్ వివిధభారతిలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మన్న శ్రీ ఎన్.టి.రామారావుగారి ప్రత్యేక రేడియోకార్యక్రమం వినండి—నేటినుండి అన్ని ముఖ్య కేంద్రములలో అడ్వాన్సుబుకింగ్ కలదు


## రేపే ఉదయం ఆటతో విడుదల!

ఈదిగువ కేంద్రాలలో.....

| | | |
|---|---|---|
| విజయవాడ | — | మేనక (ఏ/సి) |
| విజయవాడ | — | వెంకటేశ్వర (ఏ/సి) |
| గుంటూరు | — | రంగ మహల్ |
| గుంటూరు | — | అలంకార్ |
| విశాఖపట్నం | — | మహారాణి డీలక్స్ |
| విశాఖపట్నం | — | రమా పిక్చర్ ప్యాలెస్ |
| రాజమండ్రి | — | ఊర్వశి థియేటర్ |
| రాజమండ్రి | — | విజయ టాకీస్ |
| అమలాపురం | — | శ్రీనివాస మహల్ |
| అమలాపురం | — | లీలా మహల్ |
| విజయనగరం | — | న్యూ పూర్ణా థియేటరు |
| అనకాపల్లి | — | జగన్నాథ్ థియేటరు |
| కాకినాడ | — | స్వప్న (ఏ/సి) |
| పార్వతీపురం | — | పద్మశ్రీ పిక్చరు ప్యాలెస్ |
| శ్రీకాకుళం | — | త్రినివాసమహల్ |
| పాలకొల్లు | — | ? |
| తణుకు | — | వీరనారాయణ టాకీస్ |
| తాడేపల్లిగూడెం | — | లక్ష్మీనారాయణ థియేటరు |
| భీమవరం | — | త్రినివాసమహల్ |
| ఏలూరు | — | శ్రీ పాండురంగ పిక్చరు ప్యాలెస్ |
| మచిలీపట్నం | — | నవకళ థియేటరు |
| మచిలీపట్నం | — | బృందావన్ (ప్రత్యేక మధ్యాహ్నం ఆటలు) |
| గుడివాడ | — | శరత్ టాకీస్ |
| ఒంగోలు | — | శ్రీ రామ్ |
| ఒంగోలు | — | శ్రీ వెంకటేశ్వర [ప్రత్యేక మధ్యాహ్నం ఆటలు] |
| చీరాల | — | శాంతి థియేటరు |
| చిలకలూరిపేట | — | విశ్వనాథ్ పిక్చరుప్యాలెస్ |
| నెల్లూరు | — | సుందర్ డీలక్స్ |
| కడప | — | రాహత్ టాకీస్ |
| బళ్లారి | — | నటరాజ్ |
| కర్నూలు | — | విక్టరీ |
| కర్నూలు | — | నేతాజీ |
| అనంతపూర్ | — | త్రివేణి |
| అనంతపూర్ | — | సంగమేష్ |
| ప్రొద్దుటూర్ | — | సుధ పిక్చర్ ప్యాలెస్ |
| ప్రొద్దుటూర్ | — | అన్వర్ టాకీస్ |
| నంద్యాల | — | కలీల్ పిక్చర్ ప్యాలెస్ |
| తిరుపతి | — | శ్రీ వెంకటేశ్వర టాకీస్ |
| చిత్తూరు | — | ప్రతాప్ టాకీస్ |
| శ్రీ కాళహస్తి | — | శ్రీ రామా మహల్ |
| హైదరాబాద్ | | సుదర్శన్ 35 ఎం.ఎం. (ఎయిర్ హోల్డ్) |
| సికింద్రాబాద్ | — | రాజేశ్వర్ |
| సికింద్రాబాద్ | — | శ్రీదేవి |
| పరంగల్ | — | ? |
| ఖమ్మం | — | సుందర్ |
| కొత్తగూడెం | — | దుర్గాకళామందిర్ |
| కరీంనగర్ | — | వెంకటేశ్వర |

## రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో

ఉదయం ఆటతో ప్రారంభం

| | | |
|---|---|---|
| విజయవాడ | .... | అన్నపూర్ణ (ఎ.సి) థియేటర్ |
| ,, | .... | కనకదుర్గా టాకీస్ |
| గుంటూరు | .... | శ్రీ విజయా టాకీస్ |
| ,, | .... | శ్రీ విజయలక్ష్మి టాకీస్ |
| విశాఖపట్టణం | .... | శ్రీ వెంకటేశ్వర థియేటర్ |
| ,, | .... | పరమేశ్వరి పిక్చర్ ప్యాలెస్ |
| కాకినాడ | .... | వెంకటేశ్వర టాకీస్ |
| ,, | .... | ఆనంద్ (ఎ.సి) థియేటర్ |
| రాజమండ్రి | .... | చంద్రిక థియేటర్ |
| ,, | .... | రాజా పిక్చర్ ప్యాలెస్ |
| నెల్లూరు | .... | శ్రీనివాస సినీ థియేటర్ |
| ,, | .... | శ్రీరామ్ (ఎ.సి) థియేటర్ |
| తెనాలి | .... | వినోద పిక్చర్ ప్యాలెస్ |
| ఏలూరు | .... | శ్రీ కల్పన థియేటర్ |
| విజయనగరం | .... | మినర్వా టాకీస్ |
| భీమవరం | .... | శ్రీ లక్ష్మి టాకీస్ |
| మచిలీపట్నం | .... | శ్రీ వెంకటేశ్వర టాకీస్ |
| అనకాపల్లి | .... | శ్రీ రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్ |
| గుడివాడ | .... | భాస్కర్ టాకీస్ |
| తణుకు | .... | శ్రీ వెంకట్రామ్ న్యూ టాకీస్ |
| శ్రీకాకుళం | .... | శ్రీ సీతారామ టాకీస్ |
| ఒంగోలు | .... | రత్న మహల్ (డీలక్స్) థియేటర్ |
| అమలాపురం | .... | వెంకటేశ్వర టాకీస్ |
| తాడేపల్లిగూడెం | .... | రేలంగి చిత్రమందిర్ |
| చీరాల | .... | భవాని థియేటర్ |
| హైదరాబాద్ | .... | బసంత్ |
| ,, | .... | శీష్ మహల్ |
| సికింద్రాబాద్ | .... | అంజలి |
| వరంగల్లు | .... | శ్రీ దుర్గా కళామందిర్ |
| ఖమ్మం | .... | వినోద డీలక్స్ థియేటర్ |
| నిజామాబాద్ | .... | జయలక్ష్మి టాకీస్ |
| తిరుపతి | .... | వి. వి. మహల్ |
| చిత్తూరు | .... | గురునాథ్ టాకీస్ |
| కర్నూలు | .... | నవరంగ్ టాకీస్ |
| కడప | .... | బాలాజీ థియేటర్ |
| బళ్ళారి | .... | సంతోష్ |
| అనంతపురం | ... | నీలం థియేటర్ |
| ,, | .... | రఘువీర్ టాకీస్ |


కృష్ణంరాజు ప్రధానమూ ద్విపాత్రాభినయం చేసిన అద్భుతం





ఈరోజు రాత్రి 9 గంటల 45 నిలకు హీరో కృష్ణంరాజుగారి వ్యాఖ్యానముతో 'శివమెత్తిన సత్యం' చలనచిత్రంపై వివిధభారతి విజయవాడ, హైదరాబాద్ కేంద్రముల నుండి ప్రత్యేక రేడియోకార్యక్రమం వినండి.